

ఘట్‌కేసర్ గీతామందిర్‌లో రాధాకృష్ణులకు పూజలు

## గీతామందిర్‌లో శ్రీకృష్ణాష్టమి

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో గురువారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ సదానంద యోగీశ్వరుల ఆశీస్సులతో శ్రీమద్భగవద్గీత భక్తసమాజం ఆధ్వర్యంలో రాధాకృష్ణులకు ప్రత్యేక పూజలు జరిపారు. బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి 12 గంటల పాటు అఖండ హరేరామ హరేకృష్ణ నామ సంకీర్తన, అర్ధరాత్రి 12 గంటలకు గోపాల కృష్ణుడి ఉయ్యాలసేవ, గురువారం ఉదయం పంచామృత అభిషేకం, శ్రీమద్భగవద్గీత పారాయణం, భజనలు, సాయంత్రం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. శ్రీమద్భగవద్గీత భక్తసమాజం సభ్యులు ఆలయంలో ప్రత్యేక ఏ ర్పాట్లు చేసి శ్రీకృష్ణ జన్మాష్టమి ఉత్సవాలను ఘనంగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ గావించారు. జగద్గిర్‌గుట్టకు చెందిన బిక్షపతి ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు భక్తులకు అన్నదానం చేశారు.

# రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్ వార్త

# భగీరథ నీరు కమలానగర్ కాలనికీ రావా?

**-చేవెళ్ల మండల కేంద్రంలోనే మంచినీళ్లకు కుస్తీ**
**-మిషన్ భగీరథ పైప్‌లైన్ అమర్చిన కనెక్షన్ ఇవ్వడం మర్చిపోయారు**
**-గ్రామ పంచాయతీ అధికారుల చుట్టు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు**

**చేవెళ్ళ, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మిషన్ భగీరథ ద్వారా గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చేశామని అధికారులు పాలకులు చెబుతున్నారు. కానీ వాస్తవంగా మాత్రం నీరు రావడంలేదని ప్రజలు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలోనే మిషన్ భగీరథ నీరు కోసం పడరాని పట్లు పడాల్సి వస్తుంది. పేరుకు మాత్రమే చేవెళ్ల నియోజకవర్గ కేంద్రం మంచినీటికి కూడ యుద్ధం చేయాల్సి వస్తుందని పలువురు ఆవెదన వ్యక్తం చేస్తున్నారు. మిషన్ భగీరథ నీరు కమలానగర్ కాలనీకి రావా అంటూ కాలనీ వాసులు అదికారులను, పాలకులను నిలదీసిన సమాదానం చేప్పలేక పోతున్నారు. చేవెళ్ల మండల కేంద్రంలోనే మంచీనీటికి కుస్తీ పడాల్సిన పరిస్థిది ఉందంటే ఇంకా గ్రామాల్లో మంచీనీరు సరఫరా జరుగుతుందా అన్న సందేహం కల్గుతుంది. చేవెళ్ల మండల కేంద్రంలోని కమలానగర్ కాలనీల్లో మిషన్ భగీరథ నీరు కోసం పైప్‌లైన్ ను వేశారు. ప్రతి ఇంటిముందు నల్లా పైప్‌లను కూడ బీగించారు. కాని అధికారులు పైప్‌లైన్‌లకు నీరు సరఫరా చేసే కనెక్షన్‌లను ఇవ్వడం మరిచిపొయారు. కమలా నగర్ కాలనీకీ మంచినీటి కనెక్షన్ ఇవ్వాలని గ్రామ పంచాయతీ అధికారులకు, మిషన్ భగీరథ అధికారులకు పిర్యాదులు చేసిన పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు ఆగ్రహం వ్తక్తం చేశారు. మిషన్ భగీరథ పథకం చేవెళ్ల మండల కేంద్రంలోనే సక్రమంగా అమలు కావడంలేదు. రాష్ట్ర వ్యాప్తంగా పథకం అమల్లోకి వచ్చిన చేవెళ్ల పార్లమెంట్ కేంద్రంలోని కమలా నగర్ కాలనీలో మాత్రం నీటి సరఫరా జరగలేదు. రాష్ట్రం లోని గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటి స్వచ్చమైన సురక్షీతమైన శుద్దీ చేసిన తాగునీటిని నల్లా ద్వారా సరఫరా చేసే లక్ష్యంతో ఈ పథకం ప్రారంభించారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరికి రోజుకు 100 లీటర్లు, తాగునీరు సరఫరా లక్ష్యంగా నిర్దేశించారు. 2015లో మొదలు పెట్టిన ఈ పథకాన్ని 2019 కల్లా పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కాని గ్రామ స్థాయిలోని మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ అశయం నీరుగారుతుంది. పైప్‌లైన్‌కు సక్రమంగా కన్నెక్షన్‌లు ఇవ్వడం లేదు. గ్రామాలల్లో కాలనీల్లో ఇప్పటికి పూర్తి స్థాయిలో నల్లాల ద్వారా నీటి సరఫరా కావడంలేదు. మిషన్ భగీరథ నల్లానీళ్లు రావడంలేదని రోజు ఫిల్టర్ వాటర్‌పైనే ఆధారపడుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులకు పిర్యాదు చేస్తే మిషన్ భగీరథ అధికారులకు పిర్యాదు చేయాలని ఒకరిమిది మరోకరు చెబుతున్నారు. కాని కమలా నగర్ కాలనీకి మాత్రం నీరు సరఫరా చేయడంలో మాత్రం చోరవ చూడపంలేదు.

జిల్లా అధికారుల స్పందించి చేవెళ్ల మండల కేంద్రంలోని కమలానగర్ కాలనీకి మిషన్ భగీరథ నీరు సరఫరాకు నల్లా కన్నెక్షన్‌ను ఇవ్వాలని కోరుతున్నారు.



చేవెళ్ల మండల కేంద్రంలోని కమలానగర్ కాలనీలో పైప్‌లైన్ అమర్చి నల్లా కన్నెక్షన్ ఇవ్వకపోవడంతో నీరు వృదాగా పోతున్న దృశ్యం

## వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు



శ్రీకృష్ణాష్టమి వేడుకల సందర్భంగా చిన్నారి శ్రీహాన్‌గౌడ్ శ్రీకృష్ణవేషదారణలో ఆకట్టుకుంటున్న దృశ్యం



దేవరయాంజాల్‌లో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగ వేషదారణలో చిన్నారుల దృశ్యం

**శామీర్‌పేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**

శామీర్‌పేట ఉమ్మడి మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగ జరిగాయి. శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో, తూంకుంట మున్సిపాల్టీలోనూ గ్రామాల్లో శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను చిన్నారులతో సాంస్కృతిక కార్యక్రమాలను కన్నుల పండుగగా ఘనంగ నిర్వహించారు. శ్రీకృష్ణ, గోపిలక చిన్నారుల వేషదారణలు అందరిని ఆకట్టుకున్నాయి. ఇక దేవరయాంజాల్ గ్రామంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రీకృష్ణజన్మాష్టమిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రతి ఏటా ఈ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి సందర్భంగ చిన్నారులతో వేడుకలను వేషదారణలతో ఆటపాటలతో ఘనంగ జరుపుకోవటం జరుగుతుంది. 15వ ఏటా కూడ గురువారం ఈ ఆలయ ప్రాంగణంలో వేడుకలను ఘనంగ నిర్వహించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, దక్ష, సెయింట్ మేరీ స్కూల్స్‌ల విద్యార్థుల చేత సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విజేతలకు బహుమతులను కూడ అందజేశారు. ఈ సాంస్కృతిక కార్యక్రమం వేడుకలలో 60మంది గోపికలు, 40మంది కృష్ణులు వేషదారణలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ చైర్మన్ పన్నాల సుదాకర్‌రెడ్డి, తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, వైస్‌చైర్మన్ పి.వాణివీరారెడ్డి, కౌన్సిలర్ పి.నర్సింగ్‌రావుగౌడ్, ఆలయ ధర్మకర్త ఆకుల సత్యప్రభు, మాజీ సర్పంచు ఇ.శ్రీనివాస్‌ముదిరాజ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, మున్సిపల్ బిఆర్ఎస్ అధ్యక్షులు ఎన్.శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ మాజీ ధర్మకర్తలు పి.నర్సింహ్మారెడ్డి, ఎ.భారతమ్మ, డాక్టర్ రామారావు, రెడ్డిసంఘం మాజీ అధ్యక్షులు పి.మహిపాల్‌రెడ్డి, ఆలయ పూజారి సీతారామాచార్యులు, స్థానికులు తుర్కపల్లి లత, కందాల శ్రీలత, పాఠశాలల ఉపాధ్యాయులు మాదేవి, కాంచన, అండాలు, విజయలు, స్థానికులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణాష్టమి సందర్భంగ ప్రత్యేక పూజలో పాల్గొన్న తూంకుంట మున్సిపల్ చైర్మన్ కె.రాజేశ్వర్‌రావు, తదదితరులు

## మంత్రి కెటిఆర్‌ను కలిసిన పట్నం మహేందర్ రెడ్డి



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావును రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గనుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించిన విషయం తెలిసిందే ఈ సందర్భంగా విదేశీ పర్యటన ముగించుకొని వచ్చిన కెటిఆర్‌ను ఆయన స్వగృహంలో మహేందర్ రెడ్డి కలిసి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కష్టానికి ప్రతిఫలంగా మహేందర్ రెడ్డికి మంచి రోజులు వచ్చాయని కెటిఆర్ పేర్కొన్నారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మంత్రి మహేందర్ రెడ్డితో పాటు సీనియర్ నాయకులు మాజీ ఎంపిపి కరుణం పురుషోత్తం రావుకు కూడా మంచిరోజులు వస్తాయని తెలిపారు. పార్టీ కోసం పనిచేసి ప్రతి ఒక్కరికి మంచి అవకాశాలు వస్తాయని పేర్కొన్నారు.

## విధి నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

**-తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్**
**- యాలాల పోలీస్టేషన్‌లో ఆకస్మిక తనిఖీ**



పోలీస్టేషన్‌లో సిబ్బందితో మాట్లాడుతున్న డిఎస్పీ శేఖర్‌గౌడ్

**తాండూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** విధి నిర్వాహణలో నిర్లక్ష్యం తగదని తాండూరు డిఎస్పీ శేఖర్‌గౌడ్ హెచ్చరించారు. గురువారం యాలాల పోలీస్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్టేషన్‌లో కేసుల వివరాలు, సిబ్బంది పనితీరుపై ఆరా తీశారు. పెండింగ్ కేసుల వివరాలను పరిశీలించారు. అనంతరం పోలీసు సిబ్బందికి పలు సూచనలు చేశారు. విధి నిర్వాహణలో నిర్లక్ష్యం తగదని అన్నారు. ప్రతి ఒక్కరు క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేయాలని సూచించారు. కేసుల విషయంలో చాకచక్యంగా వ్యవహారించాలని తెలిపారు. పోలీస్టేషన్‌కు వచ్చే బాధితులను గౌరవించాలని అన్నారు. బ్ల్యూ కోట్స్ విధులు, కోర్టు సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించాలని సూచించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పెండింగ్ కేసులను సత్వరం పరిష్కరించేలా చర్యలు చేపట్టాని డిఎస్పీ సూచించారు.

## ఉపాధ్యాయుల సంక్షేమానికి పిఆర్‌టియు టిఎస్ కృషి

**-టీచర్స్ ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి**



జిల్లా పిఆర్‌టియు టిఎస్ సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న టీచర్స్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి, పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి, జిల్లా నాయకుల దృశ్యం

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సమస్యల పరిష్కారం కోసం పిఆర్‌టియు టిఎస్ కృషి చేస్తుందని టీచర్స్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి పేర్కొన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాల్టీలోని పంక్షన్‌హాల్‌లో జిల్లా పిఆర్‌టియు టిఎస్ సర్వసభ్య సమావేశం జిల్లా శాఖ అధ్యక్షులు వై.రామేశ్వర్‌గౌడ్ అధ్యక్షతన జరిగింది. దీనికి ముఖ్య అథితిగా టీచర్స్ ఎమ్మెల్సీ కూర రఘోత్తంరెడ్డి విచ్చేశారు. ఈ సందర్భంగ జరిగిన సమావేశంలో ఎమ్మెల్సీ రఘోత్తంరెడ్డి మాట్లాడుతూ పిఆర్‌టియు టిఎస్ సంఘం మాత్రమే ఉపాధ్యాయుల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని వారికి ఆయన హామీ ఇచ్చారు. సిపిఎస్, ఐఆర్, హెల్త్‌కార్డ్సు, సమస్యల సాధనకు కృషి జరుగుతుందన్నారు. రాష్ట్ర సంఘం అధ్యక్షులు పింగళి శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ త్వరలోనే సిఎం కెసిఆర్‌ను కలిసి పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరనున్నట్లు తెలిపారు. అవసరమైతే ఉద్యమం చేసి అయినా సమస్యలను పరిష్కరించటానికి ముందుకు వెళతామన్నారు. త్వరలోనే ఐఆర్‌కు సంబంధించి శుభవార్తను వింటారని అన్నారు. పిఆర్‌టియు సంఘం బలం ప్రాథమిక సభ్యులేనన్నారు. అత్యధిక సభ్యులుగల సంఘం రాష్ట్రంలో ఇదేనని అన్నారు. సంఘం పటిష్టంగ ఉందనటానికి నిదర్శనం ఇదేనన్నారు. ఈ సర్వసభ్య సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.కమలాకర్‌రావు, జిల్లా శాఖ అధ్యక్షులు వై.రామేశ్వర్‌గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌రెడ్డి, పలువురు సంఘ ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ అడుగు జాడల్లో...

**-రాహుల్ గాంధీ స్పూర్తితో పాదయాత్ర**
**-తెలంగాణ లో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే..**
**-ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్**

**వికారాబాద్, సెప్టెంబర్ 07, ప్రభాతవార్త:** రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర స్పూర్తితో హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టడం జరిగిందని, రాహుల్ గాంధీ పాద యాత్ర స్పూర్తిగా వికారాబాద్‌లో పాద యాత్ర చేపట్టినట్లు ఏఐసీసీ సెక్రటరీ, కేరళ ఎమ్మెల్యే, వికారాబాద్ ఇన్చార్జి విష్ణునాథ్ అన్నారు. కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర పూర్తి చేసి ఒక సంవత్సరం పూర్తి అయినందున వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్ జోడో పాదయాత్ర సమ్మేళన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వికారాబాద్ పట్టణంలో ఆలంపల్లి దర్గా నుంచి పాద యాత్ర మొదలై బీజేఆర్ చౌరస్తా వరకు కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్ పాల్గొని ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ దోచుకుంటున్నారని, ప్రజలు అన్ని గమనిస్తున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు భారత్ జోడోయాత్ర నిర్వహించి కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారని గుర్తు చేశారు. ఈ పాదయాత్ర స్పూర్తితో హిమాచల్ ప్రదేశ్, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మాజీమంత్రి గడ్డం ప్రసాద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ, రాహుల్ గాంధీ భారత్ జోడో కార్యక్రమాన్ని తీసుకొని 145 రోజులు, 75 జిల్లాలు, 12 రాష్ట్రాలు పాదయాత్ర చేశారని అన్నారు. భిన్నత్వంలో ఏకత్వం కాంగ్రెస్ పార్టీ అని, దేశ ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు పాదయాత్ర చేశారని అన్నారు. రైతు డిక్లరేషన్ తో రైతులకు గిట్టుబాటు ధర, కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలకు భూములు పంచామని అన్నారు. ప్రియాంక గాంధీ హైదరాబాద్ లో యూత్ డిక్లరేషన్ పెట్టి యువతకు ఉద్యోగాలు అనే దానిపై మాట్లాడారని వారు గుర్తు చేశారు. ఈనెల 16న హైదరాబాద్ కు దేశ నలుమూలల నుంచి కాంగ్రె స్ ముఖ్య నేతల వచ్చి ర్యాలీ నిర్వహిస్తారని తెలిపారు. 17న భారీ బహి రంగ సభ ఉందని, ఈ సమావేశానికి తెలంగాణ తల్లి సోనియా గాంధీ రానున్నారని పేర్కొన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లికి ప్రతి తెలంగాణ బిడ్డ సాధారంగా స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీని విచిన్నం చేసేందుకు మోడీ ప్రయత్నాలు చేస్తుంటే..దానికి కేసీఆర్ వత్తాసు పలుకుతున్నారని దుయ్యబట్టారు. ఎన్నికలో మోడీ, కేసీఆర్ ఒకటవుతారని, ఈ విషయాన్ని ప్రజలు గ్రహించాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రఘువీరారెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ వి.సత్యనారాయణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కిషన్ నాయక్, రత్నారెడ్డి, రఘుపతి రెడ్డి, మండలాల పార్టీ అధ్యక్షులు వెంకటేష్, రవీందర్, నర్సింగ్ నాయక్, విజయ్ భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఎ బ్లాక్ అధ్యక్షులు కృష్ణ రెడ్డి, కౌన్సిలర్లు మురళి, నాయకులు రాములు, కమాల్ రెడ్డి, దుద్యాల లక్ష్మణ్, నర్సిములు, వెంకట్ రెడ్డి, పరశురాం నాయక్, చాపల శ్రీనివాస్, సంతోష్, నిఖిల్ రెడ్డి, అబ్దుల్ రాజాక్, జంగయ్య, బుచ్చయ్య, రత్నం, యాదగిరి, హాజీపాషా, ఎం.డి ఖాలీద్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



పాదయాత్రలో మాట్లాడుతున్న ఏఐసీసీ కార్యదర్శి విష్ణునాథ్



పాదయాత్రలో పాల్గొన్న మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్, డీసీసీ అధ్యక్షులు రామ్మోహన్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ సుధాకర్‌రెడ్డి

# సిఎం కెసిఆర్ చొరవతో గ్రామాల్లో మార్పులు

**-తెలంగాణ గ్రామాలకు జాతీయ అవార్డులు -విద్యవైద్య రంగంకు ప్రభుత్వం పెద్దపీట : మంత్రి సబితా ఇంద్రారెడ్డి**



చేవెళ్ల మండల కేంద్రంలోని సిసి రోడ్డు పనులకు శంఖుస్థాపన చేసిన మంత్రి సబితారెడ్డి, ఎంపి రంజీత్‌రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

**చేవెళ్ల సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ చలువతో గ్రామాలు ప్రగతి పథంవైపు అడుగులు వెస్తూ గ్రామాలల్లో మార్పులు జరిగాయని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. గురువారం చేవెళ్ల మండలం పల్గుట్ట గ్రామంలో 12.6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, శ్మశాన వాటిక డంపింగ్ యార్డు, మిషన్ భగీరథ వాటర్ ట్యాంకులను చేవెళ్ల ఎంపి రంజీత్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యలతో కలిసి ప్రారంభించారు. అనంతరం చేవెళ్ల మండల కేంద్రంలో కోటి రూపాయలతో పిడబ్ల్యుడి రోడ్డు నుండి చేవెళ్ల గ్రామంలోని హనుమాన్ మందిరం వరకు, ఆలూరు గ్రామం నుండి న్యాలయ క్రాస్ రోడ్డు వరకు 4 కోట్ల 50 లక్షల నిధులతో నిర్మించనున్న రోడ్డు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్బంగా రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి రాష్ట్ర విద్యాశాఖ మంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం హయంలో గ్రామాల రూపురెఖలు పూర్తిగా మారిపోయాయని, అభివృద్ది దిశగా పయనిస్తూ స్వచ్చతకు నిలయాలుగా మారయయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకనే గ్రామాలకు జాతీయ స్థాయిలోఅవార్డులు రావడం ఇందుకు నిదర్శనమన్నారు. రాష్ట్రంలో 12 వేల 769 గ్రామపంచాయతీలలో ట్రాక్టర్లు, ట్రాలీలు, ట్యాంకర్‌లు సమకూర్చి, నర్సరీలు, డంపింగ్ యార్డులు, వైకుంఠ ధామాలను, పల్లే ప్రకృతి వనాలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలోని అన్ని గ్రామపంచాయతీలలో 1వెయ్యి 329 కోట్ల 73 లక్షల వ్యయంతో వైకుంఠ దామాలను పూర్తి చేయడం జరిగిందన్నారు. రైతుల కోసం 535 కోట్ల 44 లక్షల వ్యయంతో రాష్ట్రంలో 2 వేల 601 రైతు వేదికలను నిర్మించినట్లు తెలిపారు. సిఎం కెసిఆర్ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని నిర్ణయంతీసుకున్నారని, అర్హులైన వారికి గృహ లక్ష్మిపథకం కింది 3లక్షల ఆర్థిక సహయం అందిస్తామన్నారు. విద్యవైద్య రంగం ముందుందన్నారు. 24 గంటలు ఉచిత విద్యుత్ నందిస్తూ, రోడ్లు, లైట్లు, తాగునీరు, డ్రేనేజీతోపాటు చేవెళ్ల నియోజకవర్గంలో అన్ని గ్రామాలు అభివృద్ది పథంవైపు సాగుతుందన్నారు. రైతు బంధు, రైతుబీమా, ఆసరా పెన్షన్‌లు, కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్, కెసిఆర్ కిట్, న్యాట్రీషన్ కిట్టు, దళిత బందు, బీసీబందు, మైనార్టీ బందు, గృహ లక్ష్మి, డబుల్ బెడ్ రూంలు, పేదలకు ఇళ్ల స్దలాలు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ క్రిష్ణారెడ్డి, ఎంపిపి మల్గారి విజయలక్ష్మి, వైఎస్ ఎంపిపి శివప్రసాద్, పల్గుట్ల సర్పంచ్ జనార్ధన్‌రెడ్డి, చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజ, ఆలూరు సర్పంచ్ కవ్వగూడెం లక్ష్మీ నర్సింలు, ఆలూరు ఎంపిటిసిలు యాదమ్మ, నరేందర్, చేవెళ్ల ఎంపిటిసి గుండాల రాములు, కందవాడ ఎంపిటిసి కావలి రవీందర్, పల్గుట్ట మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ నర్సింలు, మండల పార్టీ అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు మల్గారి రమణారెడ్డి, ఎన్ను జంగారెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్ యాదవ్, దామోదర్‌రెడ్డి, జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి శేరి పెంటారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిపి బాల్‌రాజ్, బెగరి నర్సింలు తదితరులు పాల్గోన్నారు.

## మున్నూరు కాపులకు బిసి బంధు ఇవ్వరా..?

**శామీర్‌పేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం బిసి బంధు పేరుతో కొన్ని కులాలకు మాత్రమే బిసి బంధును ఇవ్వటం ఎంత వరకు సబబు అని, మున్నూరు కాపులకు పేదలుగ ఉన్న వారికి బిసి బంధు ఇవ్వకపోవటం ఎంత వరకు సబబు అని, మరి కొన్ని బిసి కులాలను, కులవృత్తులను ప్రభుత్వం మరిచిందని వివక్షతను చూపుతుందని శామీర్‌పేట ఉమ్మడి మండల మాజీ వైస్‌ఎంపిపి కోల అంజయ్య అన్నారు. ప్రశ్నించారు. గురువారం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు దళితబంధు ఇచ్చిన విధంగ బిసిలకు అన్ని కులాల నుంచి బిసి బంధు ఇవ్వకుండ కొన్ని కులాల వారికి మాత్రమే వృత్తుల పేరుతో బిసిలకు బిసి బంధు ఇవ్వటం, మిగతా బిసిలకు ఇవ్వకపోవటం ఇదీ ఎంత వరకు సబబు అని ఆయన ప్రశ్నించారు. బిసిలో కులవృత్తుల వారు అంటున్నప్పటికీ మరీ మున్నూరుకాపులది వ్యవసాయ వృత్తి అని బిసిల కిందకు పరిగణించరా బిసిలలో కొన్ని కులాల వారికి మాత్రమే ఇచ్చి మిగతా కులాలకు కూడ బిసి బంధు ఇవ్వకపోవటం బిసిల పట్ల వివక్షతను ప్రభుత్వం చాటుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇకనైనా బిసి బంధును మున్నూరుకాపులుగ పేదలుగ ఉన్న వారికి బిసిబంధును ఇవ్వాలని కోల అంజయ్య డిమాండ్ చేశారు. బిసి బంధు కూడ కొన్ని కులాల వారికి మాత్రమే ఇచ్చి కుల రాజకీయాలు చేస్తున్నట్లుగ ఉందని ఇకనైన మున్నూరుకాపులకు కూడ బిసి బంధు ఇవ్వాలని, లేకుంటే రానున్న ఎన్నికల్లో మున్నూరు కాపులు తమ తీరు మరొరకంగ ఉంటుందని కోల అంజయ్య స్పష్టం చేశారు.

## అక్రమ సంబంధం పెట్టుకున్నాడని అతికిరాతకంగా హత్య



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ

**షాబాద్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని అక్కస్సుతో పథకం ప్రకారం ఒక వ్యక్తిని హత్య చేసిన 7మంది నింధితులను షాబాద్ పోలీసులు రిమాండ్‌కు తరలించారు. చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి గురువారం చేవెళ్ల ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హత్యకు గల కారణాలను వివరించారు. చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం సంకేపల్లిగూడ గ్రామానికి చెందిన కుమ్మరి ప్రవీణ్(31) శవం హైతాబాద్ చెరువులో తేలడంతో స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు షాబాద్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. షాబాద్ మండలం హైతాబాద్ గ్రామానికి చెందిన కుమ్మరి మమత భర్త సుధాకర్ సంవత్సరంన్నర క్రితం చనిపోవడంతో నింధితుడు కుమ్మరి ప్రవీణ్ ఆమెతో స్నేహంగా ఉంటూ వివాహేతర సంబంధం పెట్టుకున్నాడని పోలీసులు తెలిపారు. ఆమె అత్తమామల ఇంట్లో ఉండడంతో తరచూ మృతుడు కుమ్మరి ప్రవీణ్ వాళ్ల ఇంటికి వస్తుండడంతో వారు ఇంటికి రావద్దని కూడా హెచ్చరించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఆమెకు ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారన్నారు. గతంలో వారి కుటుంబ సభ్యులు కుమ్మరి ప్రవీణ్‌పై పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినప్పటికి వారిద్దరి మధ్య వివాహేతర సంబంధం కొనసాగుతూ వచ్చింది. దాన్ని తట్టుకోలేక మమత అత్త, మామ వారి కుటుంబ సభ్యులు పెద్దల సమక్షంలో కూడా పంచాయతీ పెట్టి హెచ్చరించినప్పటికి వినకపోయేసరికి పథకం ప్రకారం హత్య చేయడానికి నిర్ణయించుకున్నట్లు నింధితులు పోలీసుల విచారణలో చెప్పినట్లు చేవెళ్ల ఏసీపీ తెలిపారు. కాగా ఈనెల 4వ తేదిన హైతాబాద్ చెరువులో గుర్తుతెలియని పరుషుడి శవం లభ్యం కావడంతో మిస్సింగ్ కేసుల వివరాలు సేకరించి ఆ వివరాల ఆధారంగా గుర్తించినట్లు తెలిపారు. అప్పటికే హత్య కేసులో నింధితులుగా ఉన్న వారంతా పరారీలో ఉండడంతో వారి ఆచూకీ తెలుసుకుని అదుపులోకి తీసుకుని విచారించడంతో నేరాన్ని అంగీకరించినట్లు తెలిపారు. ముందుగా వేసుకున్న పథకం ప్రకారం కుమ్మరి మమత మృతుడికి ఫోన్ చేసి ఇంటికి రమ్మని సమాచారమిచ్చి ఇంటికి రాగానే ఇంట్లో బంధించి అతని వద్ద ఉన్న ఫోన్ లాక్కొని పథకం ప్రకారం కుమ్మరి కృష్ణయ్య, కుమ్మరి చంద్రకళ, కుమ్మరి కుమార్, కుమ్మరి లక్ష్మి, కుమ్మరి మహేష్‌తో పాటు కుమ్మరి వెంకటేష్‌లు కలిసి రోకలి బండతో తలపై బలంగా కొట్టి చంపేసినట్లు నింధితులు పోలీసుల విచారణలో ఒప్పుకున్నట్లు తెలిపారు. అదేవిధంగా మృతుడు కుమ్మరి ప్రవీణ్ నోటికి గట్టిగా చున్నీతో చుట్టి శబ్దం చేయకుండా చేతులను వెనక్కు కట్టేసి కాళ్లను కట్టేసి అతికిరాతకంగా హత్య చేసి స్కూటీపై వేసు కుని చెరువులో పడేసినట్లు తెలిపారు. నింధితులను చేవెళ్ల కోర్టులో రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. షాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో ఎస్సై మహేశ్వర్‌రెడ్డి పోలీస్ సిబ్బంది 3రోజుల పాటు నిర్విరామం గా కృషి చేసి నింధితులను పట్టుకోవడం జరిగిందని అందుకు వారికి ప్రత్యే కంగా అభినందించినట్లు చేవెళ్ల ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి తెలిపారు.

## బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం



శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం సభ్యుల బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి,పాల్గొన్న వైస్‌చైర్మన్, డైరెక్టర్లు,సిఇఒ,రైతులు,తదితరులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**

శామీర్‌పేట రైతు సేవా సహకార సంఘం (సొసైటీ) సభ్యులు ఇద్దరు రైతులు గతంలో మృతిచెందటంతో సంఘం తరపున వారికి ఆర్థిక సహాయంను అందించినట్లు శామీర్‌పేట సొసైటీ చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలిపారు. శామీర్‌పేట రైతు సేవాసహకార సంఘం సభ్యులుగా ఉన్న ఉద్దెమర్రి గ్రామానికి చెందిన సంగిశెట్టి లక్ష్మయ్య, ఉషార్‌పల్లి గ్రామానికి చెందిన కంసాని సర్వరెడ్డిలు రైతులు మృతిచెందటంతో సంఘం (సొసైటీ) నుంచి ఆరు వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయంను బాధిత కుటుంబ సభ్యులకు అందించినట్లు ఆయన తెలిపారు. గతంలో సంఘ సభ్యులు మృతిచెందితే సంఘం తరపున మూడు వేల రూపాయలు చొప్పున ఇవ్వటం జరిగిందని, గత సర్వసభ్య సమావేశంలో దానిని ఆరు వేల రూపాయలకు పెంచటంతో వాటిని ఆరువేల రూపాయల చొప్పున బాధిత రెండు కుటుంబాల సభ్యులకు సంఘం తరపున అందజేసినట్లు చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం వైస్‌చైర్మన్ ఎం.ఐలయ్యయాదవ్, డైరెక్టర్లు ఎల్.నర్సింలుగౌడ్, నరేందర్‌రెడ్డి, భూమిరెడ్డి, సంఘం సిఇఒ నర్సింలు, సిబ్బంది, బాధిత రైతులు పాల్గొన్నారు.

## డిజిటల్ సేవలతో పాలనాణ్యత, పశువులకు భీమా



ఘట్‌కేసర్‌లో హెరిటేజ్ డైరీని సందర్శిస్తున్న చైర్మన్ ఉమాకాంత్, డైరెక్టర్ గిరిజుకుమార్

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**

పాడిరైతులకు హెరిటేజ్ డిజిటల్ సేవలతో పాటు గెదేలు, ఆవులకు భీమా సౌకర్యం కల్పిస్తుందని సంస్థ చైర్మన్ ఉమాకంత్‌భారిక్, డైరెక్టర్ ఏవి.గిరిజుకుమార్‌లు పేర్కొన్నారు. ఘట్‌కేసర్‌లోని హెరిటేజ్ డైరీని గురువారం సందర్శించి రైతులకు అందుతున్న డిజిటల్ ఇతర సేవలను పరిశీలించారు. హెరిటేజ్ 'వెట్+ ద్వారా రైతుల పశువులకు వైద్యం ఫోన్ ద్వారా చేసేందుకు సూచనలు చేయడం జరుగుతుందన్నారు. యూట్యూబ్ చానల్ ద్వారా పశుపోషణ, వైద్యంపై రైతులుకు తెలియజేస్తారని, ఏలాంటి గడ్డి తీసుకోవాలి, పొదువు వాపు వస్తే ఏవిధమైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అనే విషయాలను విడియోస్ ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తారని తెలిపారు. 'హెరిటేజ్ ఫిన్లెస్ లోన్లు' ఇస్తారని, ఇప్పటి నుంచే హెరిటేజ్ పాలు పోసి రైతులు తమ ఫోన్ ద్వారా ధరఖాస్తు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. రైతులకు నెలకు మూడు బిల్లులు అందజేస్తున్నారని, జీపీఏ ఇన్సూరెన్స్, ఆవులకు భీమాతో పాటు దాణా, మినరల్ మిక్చర్, నట్టల నివారణ మంధులు రైతులు సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు. ఈసందర్భంగా డైరెక్టర్లు డైరీ ఆవరణలో పలు మొక్కలు నాటి నీరు పోశారు. హెరిటేజ్ అధికారులకు నిర్వాహకులు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. ఈకార్యక్రమంలో జోనల్‌హెడ్ సత్యనారాయణ, తెలంగాణ రీజినల్ అధికారి నర్సింగ్‌రావు, ఘట్‌కేసర్ బిఎంసీ మేనేజర్ ఎలగందల బాలక్రిష్ణ, బోయిన మహేశ్, తుర్క లక్ష్మణ్‌రావు, రైతులు లింగారావు, రాజశేఖర్, సందీప్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకలు



ఎదులాబాద్‌లో వేణుగోపాలస్వామికి కలశాలతో క్షీరాభిషేకం చేస్తున్న ధర్మకర్తలు

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్‌లోని రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగో పాలస్వామి దేవాలయంలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో ఉత్సవమూర్తులకు 81 కలశాలతో క్షీరాభిషేకం నిర్వహించారు. వేణుగోపాల స్వామి, రుక్మిణి, సత్యభామ అమ్మవార్లకు పూలు, పండ్లు, నైవేద్యం సమర్పిం చి నారికేళాలతో ధర్మకర్తల మంత్రోచ్చారణాల మధ్య కలశాభిషేకం చేసి పూజించారు. ఆలయంలో ఉదయం నుంచే భక్తులు వచ్చి స్వామిని దర్శించు కొని ప్రత్యేక పూజలు చేయగా వారికి తీర్థ ప్రసాదాల వితరణ చేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని ఆలయంలో గీతా పారాయణం, గోవిందనామ స్మరణతో ధర్మకర్తలు, భక్తులు స్వామిని కొలిచారు. ఈకార్యక్రమంలో దేవాలయ వంశపారంపర్య ధర్మకర్తలు అంబారిపేట అప్పలాచార్యులు, రాంప్రసాద్, వరదరాజులు, శేషాచార్యులు, ప్రణవ్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొరివి క్రిష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకలు



.జయంతి వేడుకలు జరుపుతున్న ముదిరాజులు

దోమ. సెప్టెంబర్ 7 ప్రభాతవార్త. హైద్రాబాద్ తొలి మేయర్ అయిన క్రిష్ణస్వామి ముదిరాజ్ జయంతి వేడుకల్లో అందరు బాగస్వాములు కావాలని దోమ మండల ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి చందు, ఉపాధ్యాక్షులు కేశవులు పేర్కొన్నారు. గురవారం నాడు క్రిష్ణస్వామి 130 జయంతిని దోమలో జయంతి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజాం ప్రభుత్వ హాయంలో హైద్రాబాద్‌లో మెదటి మేయర్‌గా ఉన్నాడని తెలిపారు. కవిగా, రచయితగా, పత్రికరచయిగా పేరుగాంచినాడని అన్నారు. బడుగు బలహీన వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన ఘనతతో పాటు ముదిరాజులను సంఘటితం చేసిన మెదటి వ్యక్తి అని కొనియాడారు. క్రిష్ణస్వామి పోటోకు పూలమాలలు వేసి ఆయన చేసిన వేవలను గుర్త చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు అనంతయ్య ,నవీన్, వెంకటేశ్, శివప్రసాద్, అనంతయ్య, హన్మంతు, టి.రాములు, గానుగ నర్సిములు, వెంకటయ్య, రంగిరమేశ్, మహేశ్, వెంకట్‌రాములు, చెన్నయ్య పాల్గొన్నారు.

**జీవితాలను మెరుగుపరిచేందుకు వినూత్న పరిష్కారాలు**

శామిర్‌పేట సెప్టెంబర్7, ప్రభాతవార్త : గృహోపకరణాల పరిశ్రమలో గ్లోబల్ లీడర్ బిఎస్‌హెచ్ హౌసగెరేట్ జీఎంబిహెచ్ అనుబంధ సంస్థ బిఎస్‌హెచ్ హోమ్ అప్లయెన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ తన కొత్త శ్రేణి పూర్తి ఆటోమేటిక్ ఆల్ రౌండ్ కేర్ ఫ్రంట్ లోడ్ వాషింగ్ మెషీన్‌లను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. దేశంలో ఆల్ రౌండ్ కేర్ ఫ్రంట్ లోడింగ్ వాషింగ్ మెషిన్‌ను విడుదల చేయడం ద్వారా పనులను సులభం చేస్తూ తన వినియోగదారుల జీవితాలను మెరుగుపరిచే వినూత్న పరిష్కారాలను అందించడానికి బోష్ తన నిబద్ధతను కొనసాస్తుందని వెల్లడించింది.

# వడ్డెరులకు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలి

**12న ఎస్‌వికెలో 'రాష్ట్ర ప్రతినిధుల మహాసభ'.. తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్యారంగుల నగేష్**

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** వడ్డెరులకు సామాజికంగా, రాజకీయంగా తీవ్ర అన్యాయం జరుగుతుందని రాష్ట్రంలోని వడ్డెరులను చైతన్యం చేయడానికి ఈనెల 12న బాగ్‌లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞానకేంద్రంలో 'వడ్డెర ప్రతినిధుల మహాసభ' నిర్వహించనున్నట్లు తెలంగాణ వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ద్యారంగుల నగేష్, కార్య నిర్వాహాక అధ్యక్షులు శివరాత్రి దుర్గయ్య, వ్యవస్థాపక అధ్యక్షులు పల్లపు సమ్మయ్యలు తెలిపారు. ఈమేరకు గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సభ పోస్టర్ ఆవిష్కరించి వారు మాట్లాడారు. ఇప్పటి వరకు అన్ని పార్టీలు వడ్డెరులను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నాయని, చాలామంది రాజకీయాల్లో రాణించే అర్హత ఉన్నప్పటికీ టికెట్లు రాకపోవడంతో తీవ్ర అన్యాయానికి గురవుతున్నారన్నారు. అన్ని రాజకీయ పార్టీలు వడ్డెరులకు నాలుగు ఎమ్మెల్యే, నాలుగు ఎమ్మెల్సీ సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే తరతరాలుగా గుట్టలపై పనిచేస్తూ జీవనం కొనసాగిస్తున్న క్వారీలపై పూర్తి హక్కులు కల్పించాలని అంతేకాకుండా కాంట్రాక్టుల్లో 20శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. 12న ఎస్‌వికెలో నిర్వహించే సమావేశానికి బిజెపి ఎన్నికల కమిటీ చైర్మన్, హుజూరాబబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, మాజీఎంపి వి.హనుమంతరావులతోపాటు వివిధ పార్టీలు సంఘాల నేతలు హాజరవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో కోశాధికారి బొంతనాగరాజు, ఐలయ్య, నవీన్, పాల్గొన్నారు.



సభ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు



పాన్ బజార్ వేణుగోపాల్ స్వామి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

### వేణుగోపాల్ స్వామి ఆలయంలో మంత్రి పూజలు

**బేగంపేట సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** కృష్ణాష్టమి సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ రాంగోపాల్‌పేట పాన్‌బజార్ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించిన పూజలలో మాజీ కార్పొరేటర్ అత్తెల్లి అరుణా గౌడ్‌తో కల్సి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహిస్తున్న సుదర్శన హోమంలో పాల్గొన్నారు. అనంతరం స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. ఆలయ పండితులు మంత్రిని వేద మంత్రాలతో ఆశీర్వచనం చేసారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్లు అత్తెల్లి అరుణాగౌడ్, మల్లిఖార్జున్‌గౌడ్, కొసికే కిరణ్మయి, ఆలయ ఈ ఓ రవికాంత్, ఆలయ కమిటీ సభ్యులు వాసు, శ్రీనివాస్, వెంకటేష్, రాజుగౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు చీరె



పూజలు నిర్వహిస్తున్న చీరె సత్యనారాయణ

**బేగంపేట సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** రాంగోపాల్‌పేట డివిజన్ పరిధిలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయంలో కృష్ణాష్టమి సందర్భంగా నిర్వహించిన పూజలలో సనత్‌నగర్ నియోజకవర్గం బిజెపి నాయకులు చీరె సత్యనారాయణ (శ్రీకాంత్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేణుగోపాల స్వామి ఆశీస్సులు నియోజకవర్గం ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరికీ మేలు జరగాలని ఆయన కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో మనోజ్ ఉపాధ్యాయ్, ప్రవీణ్, సాయి, సాగర్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### కుట్టుమిషన్ల పంపిణీ

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించినపుడే సమాజంలో వారి కాళ్ళపై వాళ్ళు నిలబడగలుగుతారని లైన్స్‌క్లబ్ 320ఏ బంజారాహిల్స్ అధ్యక్షులు కెల్లా వెంకటరావు అన్నారు. గురువారం రెయిన్స్ పాఠశాలలో దాదాపు 5వందల మంది చిన్నారులకు నేత్ర పరిక్షలు నిర్వహించగా అవసరమయిన వారికి ఉచితంగా మందులను పంపిణి చేశారు. అదేవిధంగా మహిళలకు అధ్యక్షులు కెల్లా వెంకటరావు తన సొంత ఖర్చులతో కుట్టుమిషన్‌లను అందజేశారు. లైన్స్ క్లబ్ తరపున నిత్యం పేదలకు అందుబాటులో ఉంటూ వారికి చేదోడు వాదోడుగా తమ వంతు సహాయ సహకారాలను అందివ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో కైలాస్, క్రాంతి, రోనంకి జగన్నాధం, నాగుల సత్యం, శ్రీలత, రాధికా రాణి, ఆదినారాయణ, ప్రతాప్, అమర్‌సింగ్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి బలేపేతానికి కృషి చేస్తా : కీర్తిరెడ్డి

**యూసుఫ్‌గూడ, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** జూబ్లీహిల్స్ నియోజక వర్గంలో బిజెపిని బలోపేతం చేసేందుకు నాయకులు కార్యకర్తల సహాయ సహకారాలతో ముందుకు వెళుతున్నామని జూటూరు కీర్తిరెడ్డి అన్నారు. బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షురాలుగా నియమించబడ్డ సందర్భంగా గురువారం ఆమె కార్యలయంలో నియోజకవర్గానికి చెందిన సీనియర్ బిజెపి నాయకులు జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, రూప, నాగార్జునలు ఆమెను పుష్పగుచ్చం, శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. కొన్ని నెలలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ పార్టీని ముందుకు తీసుకు వెళ్తుంటే స్థానికంగా తమను ఇబ్బందులకు గురిచేసేందుకు ప్రయత్నిస్తున్నారని అయినా వెనుకంజ వేసేదే లేదన్నారు. తమపై తపుడు కేసు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారని కానీ భయపడే రకం కాదు ప్రజలకు మంచి చేయడానికి వచ్చామన్నారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించిన మాపని మేము చేసుకుంటూ పోతామని ప్రజలతో నేరుగా మాట్లాడిన సమస్యలు ఏ స్థాయిలో ఉన్నాయో మాకు అర్థమమయిందన్నారు. అంతేకాని ఎవర్నో టార్గెట్ చేయాల్సిన అవసరం మాకు లేదన్నారు. ఇక్కడ ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఎన్నో మార్లు స్థానికంగా అధికారులకు వినతీ పత్రాలు కూడా ఇచ్చామని అయినా ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. సమస్యలపై ప్రశ్నిస్తే మా మనోభావాలు దెబ్బతిన్నాయని స్థానిక నాయకులు అనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేసేందుకు ఎంతదూరమైన వెళతామని ఎన్ని కేసులనైనా ఎదురుకునేందుకు సిద్దంగా ఉన్నామన్నారు.



జూటూరు కీర్తిరెడ్డిని సన్మానిస్తున్న నియోజక వర్గం బిజెపి నాయకులు



సమావేశంలో పాల్గొన్న బిఆర్‌ఎస్ నేతలు

### కాలేరు వెంకటేష్ అభ్యర్థిత్వాన్ని మార్చాలి

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** అంబర్‌పేట్ నియోజవకర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ ఎడ్ల సుధాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు బిఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులు గురువారం సమూవేశమయ్యాయి. ఛేనంబర్‌లోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి నాయకులు గరిగంటి రమేష్, మాజీ కార్పొరేటర్ పులిజగన్, మురళీకృష్ణ, నాగేష్‌గౌడ్, దేవిరెడ్డి విజితారెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ అంబర్‌పేట్ ఎమ్మెల్యే అభ్యర్థిగా కాలేరు వెంకటేష్ అభ్యర్థిత్వాన్ని మార్చాలని డిమాండ్ చేశారు. అలాగే బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న సంక్షేమపథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని నిర్ణయించడం జరిగిందని తెలిపారు.

### కార్మికుల సేవలు చాలా గొప్పవి : కార్పొరేటర్ మహాలక్ష్మి

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** స్వచ్ఛ ఆటోలను నడుపుతున్న కార్మికులకు హిమాయత్‌నగర్ డివిజన్ కార్పొరేటర్ జి.మహాలక్ష్మీరామన్‌గౌడ్ గురువారం మెల్కోటి పార్కులో రైన్ కోట్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారీ వర్షాలను సైతం లెక్కచేయకుండా కార్మికుల పని చేస్తున్నారని, వారి సేవలు చాలా గోప్పవన్నారు. కార్మికులు సేవలు లేకపోతే చెత్తాచెదారం పెరుకుపోయి అపరిశుభ్రతతో బస్తీలన్ని వాసన కొడతాయన్నారు. కార్మికుల వేతనాలు పెంపు, ఇతర డిమాండ్ల అమలులో బిజెపి మద్దతు ఉంటుందన్నారు. వర్షాకాలంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆమె సూచించారు.

### సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన



రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కార్పొరేటర్

**హైదరాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** అంబర్‌పేట డివిజన్‌లోని ఎంసిహెచ్ కాలనీలో 72 లక్షలతో నూతనంగా వేయనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు గురువారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. అలాగే ఎమ్మెల్యే కాలనీలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. అనంతరం కురుస్తున్న వర్షాలనేపధ్యంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా పనిచేస్తున్న జిహెచ్‌ఎంసి సిబ్బందిని ఆయన అభినందించి రెయిన్ కోట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబర్‌పేట డివిజన్‌లో ఇప్పటికే ఆనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, ప్రజల అవసరాల మేరకు ఇంకా అవసరమైన చోట అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ఎంసిహెచ్ కాలనీలో ఆనేక చోట్ల నూతన డ్రైనేజీ, మంచినీటి పైప్ లైన్‌లు వేయడం జరిగిందని, సాయిబాబా మందిరాన్ని బస్తీ పెద్దల సహకారంతో పునర్నిర్మించే కార్యక్రమం చేపడతామన్నారు. కార్పొరేటర్ విజయ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ 72 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించడం సంతోషకరమని, ఇప్పటికే ఎంసిహెచ్ కాలనీలో పనిచేయని బోరింగ్ పంపులను ఎమ్మెల్యే బాగుచేయించడం జరిగిందని, అంబర్‌పేట డివిజన్‌లోని ప్రతి బస్తీలో అవసరమైన ప్రతి చోట అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో అధికారులు విశ్వజిత్, యాదగిరిరెడ్డి, దుర్గ, రమేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### శ్రీవీరహనుమాన్ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**బేగంపేట సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** బేగంపేట ఎస్పీరోడ్డు శ్రీవీరహనుమాన్ ఆలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఆలయ ఈ ఓ శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో వేడుకలకు ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ఈ వేడుకలలో బేగంపేట కార్పొరేటర్ టి.మహేశ్వరి శ్రీహరి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు సి, బద్రీనాధాచార్యులు, సీ.శ్రీధరాచార్యుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి తీర్ధ ప్రసాదాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వంకమామిడి ప్రవీణ్ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.



శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో పాల్గొన్న కార్పొరేటర్ మహేశ్వరి



శ్రీకృష్ణాష్టమి సందర్భంగా కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చిన్నారులు ఆటలు పాటలు ఆలపించి ఉట్టి కొట్టి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ అశోక్, టీచర్లు, విద్యార్థులు ఉన్నారు.

## నేడు గణేశ్ ఉత్సవాల సమన్వయ సమావేశం

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్‌లో శుక్రవారం గణేశ్ ఉత్సవాలకు సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహిస్తున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. శివారెడ్డిగూడలోని ఎస్‌వీఎస్ గార్డెన్‌లో సాయంత్రం 5 గంటలకు పలు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, గణేశ్ ఉత్సవ సమితి సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గణేశ్ మండపాల ఏర్పాటు, అనుమతి, వినాయక నిమజ్జనానికి సంబంధించిన ఏర్పాట్లు, తీసుకోవాల్సిన చర్యలపై సమన్వయ సమావేశంలో చర్చిస్తారని తెలిపారు. గణేశ్ మండపాల నిర్వహకులు, ఎదులాబాద్‌లో నిమజ్జన ఏర్పాట్లలో ఉండే కార్యకర్తలు హజరు కావాలని సీఐ కోరారు.

**నాంపల్లి, గోషామహల్ నియోజకవర్గాల నుంచి**

## దళితులు పోటీ చేస్తారు : మూర్తి

**గోషామహల్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** నాంపల్లి, గోషామహల్ నియోజకవర్గాల నుంచి దళితులు పోటీ చేస్తానని కాంగ్రెస్ నాయకులు సి.కె.మూర్తి తెలిపారు. జనరల్ స్థానాల నుంచి కొంతమంది కాంగ్రెస్ కార్యకర్తలు చట్టాలపై అవగాహన లేకుండా ఎస్సీలను అవమానించే విధంగా మాట్లాడుతున్నారని ఆవేవన వ్యక్తం చేశారు. స్థానిక గోషామహల్ నియోజకవర్గానికి చెందిన సి.కె.మూర్తి పోటీలో ఉన్నట్లు తెలిపారు. గోషామహల్ నియోజకవర్గంలోని దళితులకు టిక్కెట్ రాదని ప్రచారం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. బాగ్‌లింగపల్లి ప్రాంతాలకు చెందిన వారు గోషామహల్ నియోజకవర్గంపై ఎందుకు ప్రచారం చేసుకుంటున్నారు. అవసరమైతే ప్రతి నియోజకవర్గంలో దళితుల చేత అసెంబ్లీ ఎన్నికల్లో నామినేషన్లు వేస్తామని తెలిపారు.

### వైభవంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**జియాగూడ, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** అబిడ్స్ ఇస్కాన్ టెంపుల్ ఆధ్వర్యంలో గురువారం భగవాన్ శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజామున శ్రీకృష్ణుడికి అభిషేకాలు చేశారు. భగవాన్ శ్రీకృష్ణుడిని చూసేందుకు నగరంలోని నలుమూల నుంచి భక్తులు తరలి వచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పలుఆలయాల్లో శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. జాంబాగ్ యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలను నిర్వహించారు. నగరంలోని యాదవులు పెద్దఎత్తున్న పాల్గొన్నారు.

**కుత్బుల్లాపూర్‌లో...**

**కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** కుత్బుల్లాపూర్ డివిజన్ పరిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలకు భారీసంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. సంఘ గౌరవాధ్యక్షులు రాజశేఖర్‌యాదవ్, అధ్యక్షులు ఎల్.వెంకట్‌రావుయాదవ్, ప్రధాన కార్యదర్శి తిరుమలరావుయాదవ్, కోశాధికారి పూర్ణచందర్‌యాదవ్, ఉపాధ్యక్షులు జాజల శ్రీనివాసయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకలకు ఎమ్మెల్యే కె.పి.వివేకానంద, మాజీ కార్పొరేటర్లు కె.ఎం.గౌరీష్, బొద్దు వెంకటేశ్వరరావు, టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేశ్ యాదవ్ పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రెండువేల ఐదు వందల మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

**చిక్కడపల్లి శ్రీవారి ఆలయంలో...**

**చిక్కడపల్లి, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** చిక్కడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో శ్రీకృష్ణజన్మాష్టమి ఉత్సవాలు వైభవోపేతంగా ప్రారంభం అయ్యాయి. ఐదురోజులపాటు జరిగే ఈ ఉత్సవాలు ఆలయం వ్యవస్థాపక వంశీయులు జి.రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు జి.శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయులు ఆధ్వర్యంలో జరిగాయి. 11వ తేదీ వరకు ఈ ఉత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. శ్రీకృష్ణజననం, భాగవత పురాణ కాలక్షేపం, తిరుమంజనం, ప్రబంద సేవాకాలము, ఆరగింపు, భక్తులకు తీర్థప్రసాద గోష్ఠి కార్యక్రమంజరిగింది. 8న ప్రబంద సేవాకాలము, రాత్రి 7 గంటలకు ఆరగింపు, తీర్థప్రసాద గోష్ఠి, 9న ప్రబంద సేవాకాలము, రాత్రి ఉట్లుకొట్టు మహోత్సవం, తీర్థప్రసాద గోష్ఠి, 10న ప్రబంద సేవాకాలము, రాత్రి 7 గంటలకు ఆరగింపు, తీర్థప్రసాద గోష్ఠి ఉంటుందని, 11న ప్రబంద సేవాకాలము, రాత్రి 7 గంటలకు ఆరగింపు, శాత్తుమొర, తీర్థప్రసాద గోష్ఠి ఉంటుందని వివరించారు.

### వచ్చే ఎన్నికల్లో బిజెపి, బిఆర్ఎస్‌లను ఓడించాలి

**కంటోన్మెంట్, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీఎన్నికలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు కలిసి కట్టుగా పనిచేయాలని ఆ పార్టీ నాయకుడు డి.బి.దేవేందర్(దేవుడు) అన్నారు. రాహుల్‌గాంధీ తలపెట్టిన జోడో యాత్ర సంవత్సరం పూర్తి చేసు కున్న సందర్భంగా గురువారం కంటోన్మెంట్ 4వ వార్డులోని పికెట్ లక్ష్మి నగర్‌లో రాహుల్ గాంధీకి పాలాభిషేకం జరిపి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా దేవుడు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి, రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నందు వల్ల ఆ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలన్నారు.

## వికలాంగులకు దుప్పట్ల పంపిణీ

**ధర్నాచౌక్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ జన్మదినం సందర్భంగా ముషీరాబాద్ నియోజకవర్గంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. అందులో భాగంగా ముషీరాబాద్ డివిజన్‌లో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే ముఠా గోపాల్ హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం వికలాంగులకు దుప్పట్లు పంపిణీ చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేత లింగాల శ్రీకాంత్‌గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు నర్సింగ్ ప్రసాద్, నాయకులు మాధవ్, శ్రీధర్ రెడ్డి, వెంకటేష్, శివ ముదిరాజ్, ఎయిర్‌టెల్ రాజు, గోవింద్, సదానంద్ తదితరులు పాల్గొని, ఎమ్మెల్యేను శాలువాలతో సత్కరించారు.

### ముఠా గోపాల్‌ను భారీ మేజార్టితో గెలిపిస్తాం

**సైఫాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త:** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ముషీరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను తిరిగి ఎమ్మెల్యేగా భారీ మేజార్టితో గెలిపించుకుంటామని ముషీరాబాద్ బస్తీ సంక్షేమ సంఘం, బంగారు మా తెలంగాణ (గృహకల్ప) మార్కెట్ వేదిక, ముషీరాబాద్ బిఆర్ఎస్ ట్రేడ్ సెల్ అసోసియేషన్ నాయకులు దీమా వ్యక్తం చేశారు. ముఠా గోపాల్‌కు మూడోవసారి ముషీరాబాద్ ఎమ్మెల్యే టిక్కెట్‌ను సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్ కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో కెసిఆర్ చిత్రపటానికి నాయకులు క్షీరాభిషేకం చేసిన సందర్భంగా మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల నాయకులు సుబ్బారావు, జనార్దన్, వెంకటేశ్వర్లు, సుందర్‌రావు, పురుషోత్తం, కె.బిక్షపతి, జాఫరుల్లాఖాన్, ధర్మారాజు, హరినాధ్, సయ్యద్ నజీర్ ఆలీ తదితరులు మాట్లాడుతూ ముఠా గోపాల్ నిరాడంబర సేవలను గుర్తించిన కెసిఆర్ మూడోపసారి టిక్కెట్ కేటాయించడం జరిగిందన్నారు. ముఠా గోపాల్ ముషీరాబాద్ నియోజవర్గంను ఎంతో అభివృద్ధి చేశారని, భవి ష్యత్తులో బంగారు తెలంగాణ అవుతుందని స్పష్టం చేశారు. నగరం లోని వివిధ ప్రాంతాలలో హౌసింగ్ బోర్డు నిర్మించి కిరాయికి ఇచ్చిన షాపులను కిరాయిదారులకే విక్రయించేందుకు ముఠా గోపాల్ కృషిచేస్తున్నారని వారన్నారు.

### పైన్ ల్యాబ్స్‌తో విప్లవాత్మక మార్పులు వస్తాయి

శంషాబాద్ సెప్టెంబర్7, ప్రభాతవార్త : ప్రముఖ మర్చెంట్ కామర్స్ ఓమ్నిఛానెల్ పైన్ ల్యాబ్స్ విప్లవాత్మక క్యూఆర్ కోడ్ ,కార్డ్ అంగీకరించి డివైస్ మినీని ప్రారంభించింది. సాధారణ పాయింట్ ఆఫ్ సేల్ (పిఒఎస్) టెర్మినల్ పరికరం ధరతో పోల్చితే మూడో వంతు ధరకు లభించే చిన్న వ్యాపారులకు పైన్‌ల్యాబ్స్ చక్కని పరిష్కారంగా నిలుస్తుంది. మొట్టమొదటిసారి పైన్ ల్యాబ్స్ ఎస్ఎంఈలను లక్ష్యంగా చేసుకొని క్యూఆర్ ఫస్ట్, కార్డ్ ట్యాప్ కాంటాక్ట్‌లెస్ చెల్లింపుల పరికరాన్ని పరిచయం చేస్తున్నట్లు తెలిపింది.

# ముదిరాజ్‌లకు 15ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలి

**అక్టోబర్ 1న లక్షమందితో 'ముదిరాజ్‌ల అలయ్ బలయ్'.. ముదిరాజ్ చైతన్య వేదిక చైర్మన్ శివ ముదిరాజ్**

**హైదరాబాద్, సెప్టెంబరు 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 65 లక్షల జనాభా కలిగిన ముదిరాజ్‌లకు ప్రతిపార్టీ 15ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని ముదిరాజ్ చైతన్య వేదిక చైర్మన్ శివముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం సోమాజీగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ ముదిరాజ్‌లకు ఒక్కసీటు కేటాయించకుండా అన్యాయం చేసిందన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీలైన బిజెపి, కాంగ్రెస్, బిఎస్పీలాంటి పార్టీలు ముదిరాజ్‌లకు జరుగుతున్న అన్యాయాలపై స్పందించడం లేదన్నారు. ముదిరాజ్‌ల సమస్యలపై, రిజర్వేషన్లపై జరుగుతున్న అన్యాయాలపై ప్రశ్నించడానికి చైతన్య వేదిక ఎల్లప్పుడూ ముందుంటుందని ఈనేపథ్యంలో రాష్ట్రంలోని 119 ననియోజకవర్గాల్లో ముదిరాజ్‌ల ఆత్మగౌరవ రథ చైతన్యయాత్రను చేపట్టడం జరిగిందన్నారు. మొదటివిడతలో భాగంగా పరిగి, తాండూరు, కొడంగల్, నారాయణపేట్, మక్తల్, మహబూబ్‌నగర్, గద్వాల, కొత్తకోట, వనపర్తి, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో పర్యటించడం జరిగిందన్నారు. రెండోవిడుత షాద్‌నగర్, జడ్చర్ల, రాజేంద్రనగర్, పటాన్‌చెర్వూ, సంగారెడ్డి, నర్సాపూర్‌లలో పర్యటించడం జరగుతుందన్నారు. అంతేకాకుండా అక్టోబర్ 1న నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో లక్షమందితో ముదిరాజ్‌ల అలయ్‌బలయ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షురాలు కోట్ల పుష్పలత, వైస్ ప్రెసిడెంట్ కురుమూర్తి, జనరల్ సెక్రటరీ రమేష్ ముదిరాజ్, జాయింట్ సెక్రటరీ నర్సింహులు ముదిరాజ్, కన్వీనర్ సంజయ్ ముదిరాజ్, కోఆర్డినేటర్ వెంకటేష్ ముదిరాజ్, నవెన్న ముదిరాజ్, కార్యవర్గ సభ్యులు ప్రేమలత, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న శివముదిరాజ్

## భారతప్రభుత్వం ఎన్టీఆర్‌ను గౌరవించడం గర్వించదగినది

**-టిడిపి మండల అధ్యక్షుడు జిల్లెల బాల్ రెడ్డి హర్షం**

**నందిగామ సెప్టెంబర్7,ప్రభాతవార్త :** భారత ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు,మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావును గౌరవించడం యావత్ తెలుగుజాతి గర్వించదగినదని నందిగామ మండల టిడిపి పార్టీ అధ్యక్షుడు జిల్లెల బాల్ రెడ్డి అన్నారు.యన్‌టిఆర్ పేరు మీద రూ.100 నాణెంను గత నెల 28న ఢిల్లీలో భారత రాష్ట్రపతి విడుదల చేయడం తెలుగువారందరికి గర్వకారణమని పేర్కొన్నారు.తెలుగుజాతీ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ నలుదిశలా చాటి చెప్పిన మహానీయునికి గౌరవం దక్కడం హర్షయమన్నారు.యన్‌టిఆర్ జాతికి చేసిన సేవలు కొనియాడదగినవన్నారు.

## కాంగ్రెస్ ర్యాలీకి తరలిన వీర్లపల్లి సైన్యం

**నందిగామ సెప్టెంబర్7,ప్రభాతవార్త :**
ఏఐసిసి అగ్రనేత రాహుల్ గాంధీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భారత్ జోడోయాత్ర వార్షికోత్సవం సందర్భంగా గురువారం టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పిలుపుమేరకు నందిగామ మండలంలోని ఆయా గ్రామాల నుండి కాంగ్రెస్ నాయకులు,వీర్లపల్లి అభిమానులు,కార్యకర్తలు భారీ సంఖ్యలో షాద్‌నగర్‌కు తరలివెళ్లారు. నందిగామ కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జంగ నర్సింలు ఆధ్వర్యంలో కార్యకర్తలు భారీ నినాదాలు చేస్తూ ర్యాలీగా తరలివెళ్లారు. కాంగ్రెస్ జిందాబాదు ,వీర్లపల్లి శంకర్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు.కాంగ్రెస్ ర్యాలీకి తరలివెళ్లిన వారిలో ఎంపిటిసిలు కొమ్ము కృష్ణ,చంద్రపాల్ రెడ్డి,దేపల్లే కుమార్ గౌడ్,కాంగ్రెస్ నాయకులు పిట్టెల రాములు,ఉమ్మెంతాల అంతయ్య,పసుల బుచ్చయ్య,మంకాల శ్రీశైలం,రాజశేఖర్,సాలయ్య,మామిడిపల్లి నవీన్ గౌడ్,సతీష్,అనిల్ రెడ్డి,ముత్యం రెడ్డి,కిరణ్ గౌడ్,ప్రవీణ్, భిక్షపతి, మహేందర్ రెడ్డి,చిందం నర్సింలు సి.నర్సింలు,శివ్వగల్ల సుమన్, ఏపూరి ఆనందం,బి.జంగయ్య గౌడ్,బి.కృష్ణా రెడ్డి,జిల్లెల మనోజ్ రెడ్డి,సీతారం సి.మల్లేష్,సి.ప్రభులతో పాటు వందమందిపైగా కార్యకర్తలు ఆయా గ్రామాల నుండి తరలివెళ్లారు.

## మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట



**కీసర సెప్టెంబర్7,ప్రభాతవార్త :**
మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి పేర్కొన్నారు.గురువారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 8వార్డు రోడ్డు నెంబర్1లో సిసి రోడ్డు పనులకు చైర్మన్ చంద్రారెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.....సిఎం కెసిఆర్ మున్సిపాలిటీ అభివృద్ధి ప్రత్యేక చొరవ తీసుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్,కౌన్సిలర్ మమతా కృష్ణా రెడ్డి,కొమురెల్లి అనిత,కాలనీ సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.

## ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం: మధుసూదన్‌రెడ్డి



యాచారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలుపుతున్న సిపిఎం నాయకులు

**యాచారం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
ధరల నియంత్రణలో పాలకులు ఘోరంగా విఫలమయ్యారని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు పి. మధుసూదన్‌రెడ్డి విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించాలని సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని సాగర్ రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిత్యావసర వస్తువులు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచి సామన్య, పేద, మధ్యతరగతి ప్రజలపై మోయలేని భారాలు మోపుతుందన్నారు. కార్పోరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తూ పేదలపై భారాలు మోపడం సరైంది కాదన్నారు. ఉద్యోగ, ఉపాధి కల్పనలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయన్నారు. పెరిగిన ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరల నియం త్రణకు చర్యలు చేపట్టాలని లేని పక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నర్సింహ, పెరుమాళ్ల అంజయ్య, పెండ్యాల బ్రహ్మయ్య, ఆలంపల్లి జంగయ్య, దంతుక పెద్దయ్య, తావునాయక్, చందు నాయక్, పెద్దులు, కావలి జగన్, అమీర్‌పేట మల్లేష్, ఎంజె వినోద్‌కుమార్, శ్రీమన్నారాయణ, భూషణ్, బర్ల మల్లేష్, ఆంజనేయులు, విప్లవ్‌కుమార్, కృష్ణ, రాము, కృష్ణ, పార్టీ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సురంగల్ రెండో అంగన్‌వాడిలో పోషణమాసం సంబరాలు

**మొయినాబాద్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :**
మొయినాబాద్ మండలంలోని సురంగల్ గ్రామంలో రెండోవ అగన్వాడి కేంద్రంలో అంగన్వాడి టిచర్ అరుణ ఆధ్వర్యంలో గురువారం పోషనమాసం సంబరాలు ఘణంగా నిర్వహించారు, ఈ కార్యాక్రమానికి గ్రామ కార్యాదర్శి సుహాసిని, ఉపాధ్యాయులు జహాంగీర్ హజరయ్యారు, ఈ సందర్బంగా అంగన్వాడి కేంద్రానికి వచ్చిన విద్యార్డులను వారి యొక్క తల్లి దండ్రులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మాట్లాడుతూ చిన్న పిల్లలకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారన్ని అందించాలని తెలిపారు, తాజా ఆకు కూరలు, గర్భిణి బాలంతలు అంగన్వాడిలో ఇచ్చేటువంటి ఆహారాన్ని తప్పనిసరిగా తీసుకోవాలి, ప్రోటీన్, కలిగినటువంటి, పాలు, ఉడికించిన గూడ్లు, పప్పు దిన్సులు, మాంస కృతులు, ఉడికించిన గింజలను, చెనిగెలు, పెసాలు, పల్లీలు, పిల్లలకు ఇవ్వాలని తెలిపారు, క్రమం తప్పకుండా, మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని చిన్నపిల్లలకు ఇవ్వడం వల్ల, వారి యొక్క శారీరకంగా ఎదుగుదల మెరుగుపడుతుంది, భవిష్యత్‌లో ఎలాంటి అనారోగ్యాల భారిన పడకుండా, ముందస్తుగా జాగ్రతలు తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో గ్రామ కార్యాదర్శి సుహాసిని, గ్రామ స్కూల్ ఉపాధ్యాయులు జహాంగీర్, అంగానాడి కేంద్రం టీచర్ అరుణా, ఆశవర్కరులు, పిల్లల తళ్ళులు హజరయ్యారు.







శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న భక్తులు



శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో ఉన్న చిన్నారులతో నాయకులు, తదితరులు.



కొందుర్గులో శ్రీకృష్ణాష్టమి వేడుకలు.



అలంరించిన చిన్నికృష్ణుల, గోపికల వేషాదారణలు

# అలరించిన చిన్ని కృష్ణుల వేషాధారణ

**నందిగామ మండలంలో..**

**నందిగామ సెప్టెంబర్7,ప్రభాతవార్త :** నందిగామ మండల మండలంలోని ఆయా గ్రామాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు.పండగ సందర్భంగా చిన్నారులకు శ్రీ కృష్ణుడు,గోపికల వేశాధారణ వేసి ఉట్టి కోటించారు.శ్రీ కృష్ణా జన్మాష్టమి సందర్భంగా నందిగామలోని శ్రీసాయి శివ రామాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.నందిగామ యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్లుకొట్టే కార్యక్రమాన్ని కనుల పండువగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ...భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలు చాల గొప్పవని అన్నారు.సాంప్రదాయ పండుగలలో శ్రీకృష్ణాష్టమి పండుగ కూడా ఒకటన్నారు.పిల్లలందరికి భారతీయ సంస్కృతి,సాంప్రదాయాలను అలవార్చులని కోరారు.వేడుకల సందర్భంగా చిన్ని కృష్ణుల వేషాదారణ చూపరులను అలరించింది.

**కొత్తూర్ మండలంలో..**

**కొత్తూర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త :** కానరాని, తెలియరాని, అంతజాలనివాడు సంపూర్ణ భక్తికి మాత్రమే లభ్యమయ్యేవాడు. సృష్ట్యాది లీలా విలాసముల ద్వారా సచ్చిదానంద క్రీడలో వినోదించువాడు శ్రీకృష్ణ భగవంతుడు అని స్వాధ్యాయ కార్యకర్తలు కొనియాడారు. కొత్తూర్ పురపాలికలో శ్రీశివ మారుతి దేవాలయంలో గురువారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను కొత్తూర్ స్వాధ్యాయ పరివార్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీకృష్ణుని శోభాయాత్రలో చిన్నారులు రాధ, గోపిక, శ్రీకృష్ణుడి వేషాధారణాలతో అందరిని ఆకట్టుకున్నారు. శోభయాత్ర అనంతరం స్వాధ్యాయ పరివార్ వారు మాట్లాడుతూ.... శ్రీమహావిష్ణువు దశావతారాలలో 8వ అవతారము శ్రీకృష్ణావతారం అని దుష్టశిక్షణ.... శిష్ట రక్షణ కోసం శ్రీమహావిష్ణువు తన యొక్క శ్రీ కృష్ణ అవతారంలో గీతాపదేశంతో మానవాళికి దిశనిర్ధేశం చేసిన భగవానుడు అని తెలిపారు. హిందూ పురాణాలలోను, తాత్విక గ్రంథాలలోను, జనబాహుళ్యంలోని గాథలలోను, సాహిత్యంలోను, పూజా సంప్రదాయాలలోను కృష్ణుని అనేక విధాలుగా చిలిపి బాలునిగా, గోవులకాపరిగా, రాధా గోపికా మనోహరునిగా, అష్టమహిషల ప్రభువుగా, గోపికల మనసు దోచుకున్నవాడిగా, యాదవరాజుగా, భగవద్గీత ప్రభోదకునిగాను భావిస్తుంటారని తత్వోపదేశకునిగాను, దేవదేవునిగాను, ఇలా శ్రీకృష్ణుని రూపం, వ్యక్తిత్వం, దైవత్వం కలగల్సి ఉంటాయన్నారు. ద్వాపరయుగంలో జన్మించిన కృష్ణుడు నేటి కలియుగానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అందుకే ఆయన్ను అందరూ తమ ఇష్టదైవంగా కొలుస్తుంటారన్నారు. నేటి సమాజానికి దైవచింతన చాలా అవసరం ప్రతి ఒక్కరు విధిగా ప్రతి వారం భగవంతుడికి ఒక గంట సమయం కేటాయించి భగవంతుని ఆచరించినచో మానసిక ప్రశాంతతతో పాటు ప్రేమ ఆప్యాయతలతో ఆహ్లాదంగా ఉండడానికి దైవమార్గం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుకలావణ్యదేవేందర్‌యాదవ్, నాగరాజుచారి, విష్ణుచారి, సుదర్శన్‌చారి, ప్రేమ్‌కుమార్, గౌరీశంకర్, ఏం.రాజు, విష్ణు కుమార్‌గౌడ్, బి.లక్ష్మిగౌడ్, లక్ష్మి,దీపక్, సురేష్, సుర్వి, చందన్‌ప్రకాష్, ముఖేష్, అజయ్, హిమాన్షు, అఖిలేష్‌గౌడ్, రాజేష్, జోగు బాలరాజ్, లక్ష్మయ్య, శ్రీశైలం, భక్తులు తదితరులు ఉన్నారు.

**షాద్‌నగర్ పట్టణంలో..**

**షాద్‌నగర్, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో గురువారం కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని చిన్నారుల తల్లిదండ్రులు తమ చిన్నారులను శ్రీకృష్ణ, గోపికల వేషధారాణలో ముస్తాబు చేయించి కార్యక్రమానికి తీసుకువచ్చారు. శ్రీకృష్ణ, గోపికల వేషధారణలో చిన్నారుల ఆటపాటలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం చక్కని ప్రదర్శన కనబర్చిన చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయనిర్ణేతలుగా గంగిరెడ్డి, టి.రంగయ్యలు వ్యవహరించి గెలుపొందిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, అందెబాబయ్య, మిథున్‌రెడ్డి, కార్యక్రమ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

**కొందుర్గు మండలంలో..**

**కొందుర్గు, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త) :** శ్రీ కృష్ణాష్టమి వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.. గురువారం సాయంత్రం శ్రీ లక్ష్మీ నర్సింహా స్వామి దేవాలయం ప్రాగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చిన్నారులు రాధా శ్రీకృష్ణులు,, గొల్ల బామల వేషధారణలో చక్కగా ముస్తాబు అయ్యారు. వారు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు గ్రామస్థులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు. వేడుకల్లో సర్పంచి కావలి ఆదిలక్ష్మీయాదయ్య, వైస్ ఎంపీపీ రాజేష్‌పటేల్, ఆలయ చైర్మన్ జెగ్గమొల్ల గోపాల్,ఈఓ శ్రీనివాస్, పూజారి జంగం రాజేశ్వర్ స్వామితో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# జోడోయాత్ర ద్వారా భారత్‌కు కొత్త ఆశలు

**-నూతన భవిష్యత్తును వాగ్దానం చేసిన అలుపెరగని యోధుడు రాహుల్‌గాంధి**

**-టిపిసిసి కార్యవర్గ సభ్యులు అయిల్ళ శ్రీనివాస్‌గౌడ్**

**కడ్తాల్,సెప్టెంబరు 7 ప్రభాతవార్త :**
ఏఐసిసి నాయకులు రాహుల్ గాంధి దేశ ప్రజలను ఏకం చేయడం కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా 4 వేల కి.మీ. మేర భారత్ జోడో యాత్ర పాదయాత్ర ప్రారంభించి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఏఐసిసి, టిపిసిసి పిలుపు మేరకు కడ్తాల్ మండల కేంద్రంలోని కడ్తాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్యనాయక్ ఆధ్వర్యంలో భారత్ జోడో సమ్మేళన పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మాట్లాడుతూ గత సంవత్సరం, సెప్టెంబర్ 7 మాకు గొప్ప రోజని మన ప్రియతమ నాయకుడు రాహుల్‌గాంధి కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చారిత్రాత్మకమైన భారత్ జోడో యాత్రను ప్రారంభించారని అన్నారు. ఇది మనదేశంలో ఏ రాజకీయ నాయకుడు చేయని సుదీర్ఘమైన పాదయాత్ర అని కొనియాడారు. 4081 కి.మీ. 12 రాష్ట్రాలు, 2 కేంద్ర పాలిత ప్రాంతాలు, 75 జిల్లాలో 76 లోక్‌సభ నియోజకవర్గాల్లో 136 రోజులపాటు నడిచిన రాహుల్‌గాంధి ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేశారన్నారు. రాహుల్‌గాంధి ప్రజలకు, నాయకులకు తనపై ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా అన్ని రాష్ట్రాలను, ప్రాంతాలను, జాతులను, కులాలను, మతాలను, వివిధ రకాల వ్యక్తులను, సంస్థల్ని ఎందరినో కలుస్తూ మనం అంతా ఒక్కటే అని తెలియజేస్తూ నడిచారన్నారు. ఈ యాత్ర రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల మొండి వైఖరిని స్పష్టం చేస్తూ ఈ యాత్ర స్ఫూర్తితో గ్రామ గ్రామాన తిరిగి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి కృషి కృషి చేస్తామన్నారు. భారతదేశ ప్రజలను ఏకం చేయాలనే ఆలోచనతో జోడో యాత్ర చేపట్టారని రాహుల్‌గాంధి నాయకత్వంలో దేశంలో, రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తప్పక వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి బిక్యానాయక్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ, రేవంత్ మిత్ర మండలి రాష్ట్ర అధ్యక్షుడు ఆసిఫ్ అలీ, సింగిల్ విండో డైరెక్టర్ వెంకటేష్, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్‌బాబా, సర్పంచ్‌లు శంకర్, బాబోజీ, రామ్, సేవాదళ్ లక్ష్మయ్య, టౌన్ వర్కింగ్ అధ్యక్షుడు రాంచందర్‌నాయక్,సీనియర్ నాయకులు వెంకటయ్య, నరేందర్, శ్రీను, అజ్గార్ అలీ, జంగయ్య, తిరుపతిరెడ్డి, శ్రీరాములు, జగన్, క్యామ రాజేష్, సేవ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు హీరాసింగ్, ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు శాబుద్దిన్, టౌన్ అధ్యక్షులు భానుకిరణ్, శ్రీకాంత్, బోసురవి, రాజేందర్‌గౌడ్, గురిగిళ్ల రామకృష్ణ, తులసిరామ్, మహేష్, రమేష్‌నాయక్, విజయ్ రాథోడ్, ప్రవీణ్, టిల్లు, రంగా, వంశి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న టిపిసిసి సభ్యలు అయినోళ్ళ శ్రీనివాస్‌గౌడ్

# జనం కోసమే రాహుల్ జోడో యాత్ర

**-కాంగ్రెస్ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి**

**-అంబరాన్నంటిన జోడో ఏడాది సంబురాలు**

**-యాత్రకు భారీగా తరలివచ్చిన జనం**



ఆమనగల్లులో నిర్వహించిన జోడోయాత్ర ఉత్సవాలలో పాల్గొన్న సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి

**ఆమనగల్లు, సెప్టెంబర్07, ప్రభాతవార్త:**
దేశసంపదను కార్పోరేట్ సంస్థలకు కట్టబెడుతున్న మోడీ సర్కారు వచ్చే ఎన్నికలలో ప్రజల ఛీత్కారానికి గురికాక తప్పదని కాంగ్రెస్‌పార్టీ నేత సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, నియంత పాలనను ఎండగట్టేందుకు రాహుల్‌గాంధీ కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు జోడో యాత్ర చేపట్టి ప్రజలను చైతన్యవంతులను చేశారని ఆయన అన్నారు. రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడోయాత్ర ఏడాది పూర్తి చేసుకున్న సంధర్బంగా టీపీసీసీ పిలుపు మేరకు కల్వకుర్తి నియోజకవర్గంలో జోడోయాత్ర సంబురాలు నిర్వహించారు. అందులో భాగంగానే ఆమనగల్లు పట్టణంలో మండల పార్టీ నిర్వహించిన జోడో ఏడాది సంబురాల ర్యాలీకి సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరైనారు. పట్టణంతోపాటు పలు గ్రామాల నుండి ర్యాలీకి పార్టీ శ్రేణులు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. రహదారులు జనసంద్రంతో నిండిపోయింది. పార్టీ జెండాలు చేతబట్టి ఊరేగింపు నిర్వహించారు. అయ్యప్పకొండ సమీపం నుండి మొదలైన ఊరేగింపు జాతీయ రహదారిపై కొనసాగించి పుర వీధుల గుండా నిర్వహించారు. డీజే సౌండ్, బాణా సంచాలు కాల్చుకుంటూ ర్యాలీ కొనసాగించి సందడి చేశారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తా వద్దకు ర్యాలీ చేరుకోగా అక్కడ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ, రాష్ట్రంలోని ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనలో ప్రజలు విసిగెత్తిపోయారని విమర్శించారు. రాహుల్‌గాంధీ చేపట్టిన జోడో యాత్ర దేశప్రజలలో ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేకపాలన పట్ల ఎంతో చైతన్యం తీసుకువచ్చిందని, దాని ఫలితంగానే కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని ఆధిక్యంతో అధికారంలోకి వచ్చిందన్నారు. త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కూడా కర్నాటక ఫలితాలు పునరావృతం కానున్నాయని ఆయన ధీమా వక్తం చేశారు. 6దశాబ్దాల కలలను నిజం చేసిన కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చేసిన త్యాగ ఫలితానికి తెలంగాణ ప్రజలు సోనియమ్మ రుణం తీర్చుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మండ్లి రాములు, దావ ధనంజయ్య, అండేకర్ రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, రచ్చ శ్రీరాములు, వస్పుల మానయ్య, శ్రీను, పులికంటి మైసయ్య, ఖాదర్, హరిలాల్, పర్వతాలు, ఎంగలి ప్రసాద్, దళపతి, శేఖర్‌రెడ్డి, చందు తదితరులు పాల్గొన్నారు.

## వీధి కుక్కల దాడిలో గాయపడిన ద్వాలికి పరామర్శ

**-వైద్య ఖర్చులకు రూ. 20 వేలు సహాయం**



ద్వాలిని పరామర్శిస్తున్న ఎంపిటిసి జ్యోతి అరవింద్ నాయక్

**యాచారం, సెప్టెంబర్ 7 ప్రభాతవార్త**
ఇటీవల వీధి కుక్కల దాడిలో గాయపడిన రమావత్ ద్వాలి హైద్రాబాద్‌లోని మ్యాక్స్ క్యూర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ క్రమంలో గురువారం మంథన్ గౌరెల్లి గ్రామానికి చెందిన ఎంపిటిసి జ్యోతి అరవింద్‌నాయక్ ద్వాలిని ఆసుపత్రిలో పరామర్శించారు. హాస్పిటల్, వైద్య ఖర్చుల నిమిత్తం రూ. 20 వేల నగదును ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కడారి యాదయ్య, శ్రీను, చందర్, మండల యువ నాయకులు కిరణ్, హరిసింగ్, సీతారాం, రాములు, రవి, అఖిల్ పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ప్రారంభించిన జడ్పీటిసి

**కడ్తాల్,సెప్టెంబరు 7 ప్రభాతవార్త :** మండలంలోని గానుగుమార్ల గ్రామ పంచాయతీలో కామినేని ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని గ్రామీణాభివృద్ధి స్టాండింగ్ కమిటి జిల్లా సభ్యులు, కడ్తాల్ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటిసి మాట్లాడుతూ పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశంతో కామినేని డాక్టర్లు ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించినందుకు ఈ శిబిరాన్ని లబ్దిదారులు తప్పకుండా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ హంసమోత్య, డాక్టర్లు శ్రీవాణి, వంశి, అనురాధ, దేవేందర్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న జడ్పీటిసి

## అర్హులైన వారందరికి సంక్షేమ పథకాలు అందించేందుకు ఎమ్మెల్యే కృషి

**-బీఆర్ఎస్ యువ నాయకుడు సాయిలు**

**కొడంగల్ రూరల్ సెప్టెంబరు 7 ప్రభాతవార్త :**
అర్హులైన వారందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి కృషి చేస్తున్నారని బీఆర్ఎస్ యువ నాయకుడు టి.సాయిలు తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ఎలాంటి అపోహలు వద్దని, రాజకీయంగా కొందరూ లేని పోని ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. పార్టీ కార్యకర్తలు, నాయకులకే సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అవాస్తవాలు ప్రచారం చేయడం తగదన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యే యంగా సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తు న్నారన్నారు.గతంలో ఎన్నడు లేని విధంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ



**తలకొండపల్లి సెప్టెంబర్7,ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని బల్సుల బచ్చలపల్లి గ్రామానికి చెందిన గిరిజన నాయకుడు దశరథ్ నాయక్ (60) ఆకస్మాత్తుగా గురువారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అతన్ని కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం చెప్పారు.పరామర్శించిన వారిలో మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు దశరథ్ నాయక్,సర్పంచ్ ఈశ్వర్ నాయక్,కడ్తాల్ జడ్పిటిసి దశరథ నాయక్,పాక్స్ చైర్మన్ గంప గోవర్ధన్,గంస,కిసాన్ ,బాలు దశరథ నాయక్,పాల్గొన్నారు.

## వైభవంగా శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలు



శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్న మహిళలు

**కొడంగల్,సెప్టెంబర్ 7ప్రభాతవార్త**
శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను కొడంగల్‌తో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రజలు వైభవంగా జరుపుకున్నారు.కొడంగల్ పట్టణం బ్రహ్మణవాడీలో వెలసిన శ్రీకేశవస్వామి ఆలయంలో జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.గురువారం ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం సాయంత్రం వేళల్లో బాలగోకులం,డోలారోహణ మహోత్సవం వైభవంగా నిర్వహించారు.చిన్నారులు శ్రీకృష్ణుడు,గోపికల వేషాధారణలతో అకట్టుకున్నారు. అలాగే స్దానిక శ్రీమహాలక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయ ంలో అత్యంత వైభవంగా శ్రీకృష్ణజన్మాష్టిమి వేడుకలు జరిగాయి.శ్రీకృష్ణజన్మాష్టమి సందర్బంగా శ్రీకృష్ణస్వామి ఉత్సవ మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సాయంత్రం వేళల్లో అస్దాన మండపంలో వేంచేపు చేసి పాలు,పెరుగు ,తేనే, పసుపు,చందనం తదితర సుగంధ ద్రవ్యాలతో విశేషంగా స్వామివారి అభిషేక పూజలు నిర్వహించారు.



శ్రీవారి ఆలయంలో విశేష అలంకరణలతో స్వామివారు

## 10న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు

**శామీర్‌పేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**
ఈ నెల 10వ తేదీన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలు హకీంపేట్‌లోని తెలంగాణ క్రీడా పాఠశాలలో నిర్వహిస్తు న్నట్లు నిర్వాహకులు స్టాన్లీ జోన్స్ అండ్ కె.రాజశేఖర్‌లు పేర్కొన్నారు. అండ ర్-14,16,18 అండ్ 20బాలబాలికలకు రన్నింగ్, జంపింగ్, త్రోయింగ్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నామని ఆసక్తి ఉన్నవారు ఆదివారం ఉదయం 7గంట ల వరకు హకీంపేట్ తెలంగాణ క్రీడా పాఠశాలలో రిపోర్టు చేయాలని అన్నా రు. పుట్టిన తేదీ సర్టిఫికెట్‌తో రావాలని, ఉత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడకా రులను రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఈ నెల 30న కరీంగనర్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ కె.రాజశేఖర్‌ను 9849612733ను ఫోన్‌లో సంప్రదిం చాలని ఆయన సూచించారు.

# గ్రామాల అభివృద్ధికి పెద్దపీట

## -మండలంలో రోడ్డు నిర్మాణాల పనులకు శంకుస్థాపన
## -పాల్గొన్న మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎంపి, రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య

**మొయినాబాద్, సెప్టెంబర్7,ప్రభాతవార్త :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు నిర్మాణాకు పెద్దపీట వేసారని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మొయినాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల అభివృద్ధి కోసం శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యాక్రమంలో మంత్రి సబిత ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపీ గడ్డం రంజిత్ రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య కలిసి ప్రారంభించారు, మండలంలోని రోడ్ల నిర్మాణం కోసం దాదాపు 11 నుండి 12 కోట్ల రూపాల అభివృద్ధి కార్యాక్రమాలకు శంకుస్థాపన చేశారు. మండలంలోని బాకారం గ్రామం నుండి, నాగిరెడ్డి గూడ రోడ్డు శంకుస్థాపన 3 కోట్ల సిఆర్ఆర్ నిధులతో ప్రారంభించారు. తరువాత అమ్డాపూర్ గ్రామానికి చేరకోని గ్రామాని ఎదురౌతుండగానే డా. బీఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూల మాల వేసి, ర్యాలిగా వెళ్లీ అమ్డాపూర్ నుండి, శ్రీరామ్‌నగర్ రోడ్డు శిలాపలకాన్ని ప్రారంభించారు, ముర్తుజ్‌గూడ గ్రామంలోకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి మాజి మంత్రి వర్యులు పట్లోళ్ల ఇంద్రారెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి అక్కడి నుండి ముర్తుజగూడ గ్రామంలో నుండి, అమ్డాపూర్ రోడ్డు వరకు 47 లక్షలు, సిఆర్.ఆర్ నిధులు, ముర్తుజగూడ గ్రామం నుండి మొయినాబాద్ చాలెంజర్ స్కూల్ వరకు 1 ,కోటి 45 లక్షలు. అమ్డాపూర్ రక్తమైసమ్మ టెంపుల్ నుండి, శ్రీరామ్‌నగర్ గ్రామం వరకు బీ.టి రోడ్డు, 3 కోట్ల యాభైలక్షలు, మొయినాబాద్, పి.డబ్లూ రోడ్డు నుండి వయా పెద్దమంగళారం చందానగర్ రోడ్డు వరకు 2 కోట్ల 80 లక్షలు ఎం.ఆర్.ఆర్ నిధులతో శంకుస్థాపనలను ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర పాలనలో తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతుందని, ముఖ్యమంత్రి కేసిఆర్ రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా దృష్టి సారించారన్నారు. ఈ రోజు ప్రారంభిస్తున్న రోడ్ల నిర్మాణం కోసం బడ్జెట్ స్యాంక్షన్ అయి, టెండర్లు కాల్ చేసారని త్వరలోనే ఈ రోడ్ల నిర్మానాలు పూర్తివుతాయన్నారు. ఆ నాడు గ్రామాల్లో నుండి బ్రతుకుదెరువు కోసం వలసలు వెల్లిన వారు కేసిఆర్ సంక్షేమ పథకాలు చూసి లబ్ధిదారులగా మారి సోంత గ్రామాల్లో బ్రతుకుతున్నారన్నారు, రైతులకు 24 గంటల ఉచ్చిత కరెంట్, రైతుల రుణమాఫీ, రైతు భీమా, ఆసార ఫెంఛన్‌లు, దళిత బంధు, బిసి బంధు, కళ్యాణ లక్ష్మి శాదిముబారక్, లాంటి ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల్లో బిఆర్ఎస్ పార్టీ, ముఖ్యమంత్రి కేసిఆర్ చిరస్థాయిగా నిలిచారని గుర్తుచేశారు, ఈ కార్యాక్రమంలో ఆయా గ్రామాల్లో శంకుస్థాపన కార్యాక్రమంలో జెడ్పిటీసి కాలే శ్రీకాంత్, ఎంపీపీ నక్షత్రం జేవంత్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ముర్తుజ్‌గూడ గ్రామ సర్పంచ్ చప్పిడి మాన్యమ్మ, అమ్డాపూర్ సర్పంచ్, బురుగుల రవళి, మొయినాబాద్ సర్పంచ్, పెద్ద మంగళారం సర్పంచ్, కోట్ల నర్రోత్తం రెడ్డి, హిమాయత్ సర్పంచ్, రెడ్డిపల్లి ఎంపీటీసి మోత్ర శ్రీనివాస్, ఆయా గ్రామాల ఎంపీటీసీలు, మండల డీ.ఈ విజేయ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోంపల్లి అనంతరెడ్డి, శ్రీహరి యాదవ్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యాక్షుడు గునుగుర్తి జేవంత్, సర్దానగర్ మార్కెట్ కమిటి ఉపాధ్యాక్షుడు ఎండి.రహుఫ్, మాజి మర్కెట్ కమిటి ఉపాధ్యాక్షుడు దప్పు రాజు, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పూసల పరమేష్ కిరణ్ ఉప్ప సర్పంచ్, మోత్క్యాపల్లి సునీల్, ఆలూర్ రమేష్, కర్రోళ్ల బాస్కర్, యాదగిరి చారి, శాబాద్ ప్రవీణ్, తధితరులు పాల్గోన్నారు.


ముర్తుజగూడ గ్రామంలో అభివృద్ధి కార్యాక్రమంలో మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యే, గ్రామ సర్పంచ్ చప్పిడి మాణేమ్మ

**అమ్డాపూర్ గ్రామంలో అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేయించిన గ్రామ సర్పంచ్**

అంబేద్కర్ విగ్రహానికి మంత్రి సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల ఎంపీ, గడ్డం రంజిత్ రెడ్డి, ఎమ్మెల్యే యాదయ్య అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేయడానికి వెలితే పరిసర ప్రాంతం, అంబేద్కర్ విగ్రహాలు శుభ్రంగా లేక పోవడం చూసిన ఎంపీ రంజిత్ రెడ్డి, బాదపడినట్లు కనిపించింది. భారత రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని ఎందుకు శుభ్రం చేయలేదని గ్రామ సర్పంచ్‌ను, ఎంపీ ప్రశ్నించారు, సర్పంచ్ తీరును చూసి పలువురు అంబేద్కర్ వాదులు ఇది అంబేద్కర్ గారిని అవమానించినట్లే అంటు సనుగుతున్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, ఈ దేశ అభివృద్ధికి పూనాదులు వేసిన అంబేద్కర్ గారు, గ్రామ అభివృద్ధి కార్యాక్రమంలో గ్రామంలోని రోడ్లను, శుభ్రం చేశారు, గాని అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రం చేయకపోవడం ఇది దళితులను అంబేద్కర్ గారిని అవమానించినట్లేనన్నుంటున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన గుబ్బడి తండా నాయకులు



**చౌడాపూర్ సెప్టెంబర్7,ప్రభాతవార్త :**
మండల పరిధిలోని పాచావ్ కుంట,గుబ్బడి తండాకి చెందిన పలువురు నాయకులు బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీకి చేరారు.గురువారం పరిగి మాజీ ఎమ్మెల్యే,డిసిసి అధ్యక్షుడు టి.రామ్మోహన్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అశోక్ కుమార్ ఆధ్వర్యంలో గుబ్బడి తండాకు చెందిన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు.కాంగ్రెస్ పార్టీతోనే గిరిజనులకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు నర్సింహ నాయక్,భాస్కర్,లోక్య ,గోన్య నాయక్, చందర్, రాము,వాల్య నాయక్,చందర్,రాంచందర్,పాల్గొన్నారు.

## ప్రజలందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

**-అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి**
**-తిరుమల మెడోస్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ గుప్తా ఏకగ్రీవం**



**బోడుప్పల్, సెప్టెంబర్ 7 (ప్రభాతవార్త) :**
కాలనీ ప్రజలందరూ కలిసి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని బిఆర్ఎస్ బోడుప్పల్ నగర అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి సూచించారు. నగరంలోని తిరుమల మెడోస్ కాలనీ సంక్షేమ సంఘం ఎన్నికలు గురువారం సంజీవరెడ్డి సమక్షంలో జరిగాయి. సంఘం నూతన అధ్యక్షునిగా ఇల్లూరి శ్రీనివాస్‌గుప్తాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షునిగా గుండాల రవీందర్, ప్రధాన కార్యదర్శిగా ఎం.స్వప్నరెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షునిగా ఆర్.శేఖర్ రాజు, ఉప ప్రధాన కార్యదర్శిగా లక్ష్మి ఇంద్రాణి, కోశాధికారిగా టి.స్వప్నరెడ్డి, ఉప కోశాధికారిగా శ్రీధర్, కార్యనిర్వాహక కార్యదర్శిగా అంకం హరి ప్రసాద్, ఉప కార్యనిర్వాహక కార్యదర్శిగా విజయలక్ష్మి, కార్యవర్గ సభ్యులుగా జి. కుమార్, వెంకట్‌రెడ్డి, మధు, బి.శ్రీనివాస్, జగదీష్, సదర్‌లాల్, శ్రీధర్‌రెడ్డి, సందీప్ తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య చక్రపాణిగౌడ్, చీరాల నర్సింహ్మా, కో ఆపరేటివ్ బ్యాంకు డైరెక్టర్ జడిగె రమేష్ యాదవ్, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మీసాల క్రిష్ణ పాల్గొన్నారు.

## మంత్రి మల్లారెడ్డి సహకారం మరువలేనిది


బర్మాజీగూడలో సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ లక్ష్మీ

**మేడ్చల్, సెప్టెంబర్ 7. ప్రభాతవార్త :**
స్వంత ఖర్చులు వెచ్చించి గ్రామంలో సీసీ రోడ్లు వేయిస్తున్న కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి సహకారం మరువలేనిదని లింగాపూర్ సర్పంచ్ లక్ష్మీ సంజీవ అన్నారు. మేడ్చల్ మండలంలోని లింగాపూర్ పంచాయతీ అనుబంధ గ్రామమైన బర్మాజీగూడలో మంత్రి స్వంత డబ్బులతో వేయిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం సర్పంచ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సత్తమ్మ, వార్డు సభ్యులు భూలక్ష్మి, కో ఆప్షన్ సభ్యుడు సత్తయ్య, నాయకులు సంజీవ, మల్లేష్ యాదవ్, వెంకటొరెడ్డి, మహేష్, విగ్నేష్, సంజీవ, నర్సింగ్, దేవేందర్, శివకుమార్, భిక్షపతి, మహేందర్, నర్సింగ్, సంతోష్ పాల్గొన్నారు.

## సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభం


డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ కుర్మని మంజుల దస్తప్ప

**దౌల్తాబాద్, సెప్టెంబరు 7 ప్రభాతవార్త :**
దౌల్తాబాద్ మండల కేంద్రంలో గురువారం ఎంపీటీసీ కుర్మాని మంజుల దస్తప్ప, మాజీ ఉప సర్పంచ్ సరోజ కృష్ణ సైడ్ డ్రైనేజీ పనులు ప్రారంభించారు. గ్రామంలో సీసీ రోడ్లు, సైడ్ డ్రైనేజీ నిర్మాణంతో అన్నీ విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్‌తో తెలిపారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పథకాలు విజయవంతం : రాహుల్‌కశ్యప్

**కందుకూరు సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**
కందుకూరు మండలం గుమ్మడవెళ్ళి గ్రామంలో అమలు జరుగుతున్న గ్రామీణాభివృద్ధి పనులను కేంద్ర ప్రభుత్వం జాయింట్ సెక్రెటరీ మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్ మెంట్ రాహుల్‌కశ్యప్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలోని డ్వాక్రా మహిళలతో ముచ్చటించారు. గ్రామీణాభి వృద్ధి కిసన్‌సద్ అవాస్‌యోజన పథకం కింద కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమాలను చేపడుతుందన్నారు. ప్రభుత్వాలు అందిస్తున్న అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాదించాలని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మహిళలు అర్థికాభివృద్ధికి డ్వాక్రాసంఘాలు దోహదం చేస్తున్నాయని ఇది స్పూర్తి దాయకమన్నారు. ఈ సందర్భంగా స్తానికులు తో మాట్లాడి గ్రామాబివృద్ధికి కావలసిన అవుసరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్నతపాఠశాల ఏర్పాటు చేయాలని, రైతుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని గోదాములు నిర్మించాలని, పండించిన పంటలకు గిట్టుబాటు దర కల్పించేలా చూడాలని మార్కెట్ సదుపాయలు కల్పించాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ రాజ్ కమీషనర్ హన్మం తరావు, సిఇఒ దిలీప్‌కుమార్, డిఆర్‌డిఎ ప్రభాకర్, డిపిఒ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ వెంకట్‌రాములు, సర్పంచ్ ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.


గుమ్మడవెళ్ళి గ్రామాభివృద్ధిని తెలుసుకుంటున్న రాహుల్‌కశ్యప్

# రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుంది

## -డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి దీమా

**చేవెళ్ల సెప్టెంబర్ 7, ప్రభాతవార్త**
రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాదిస్తుందని డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి దీమా వ్యక్తం చేశారు. రాహూల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో మహపాదయాత్ర సంవత్సరం పూర్తయిన సందర్భంగా గురువారం చేవెళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం నుండి షాబాద్ చౌరస్తాలోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు.ఆనంతరం ఇందిరాగాధీ విగ్రహంకు పూల మాలలువేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రోజు రోజుకు బలంపెరుతుగుందన్నారు.తెలంగాణ ప్రభుత్వంకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. టిఆర్ఎస్‌నాయకులను ఇంటికి పంపించేదుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయ కమిటిఅధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి, పిసిసి అధికార ప్రతినిధి గౌరీసతీష్, పామెన బీంభరత్,షాబాద్ దర్శన్,దేశమోళ్ల అంజనేయులు, పిసిసి కార్యదర్శులు జనార్దన్‌రెడ్డి, సీసరి సురేందర్‌రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గొనె ప్రతాప్‌రెడ్డి,మందాడి చంద్రారెడ్డి, ఎ బ్లాక్ అధ్యక్షుడు పోలీస్ మదుసూదన్‌రెడ్డి,మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మదుసూదన్‌గుప్తా, మాజీ సర్పంచ్ పడాల ప్రభాకర్, యువజన కాంగ్రెస్ నాయకులు గుడిపల్లి పెంటారెడ్డి, మద్దెల శ్రీనివాస్, పిఎసిఎస్ డైరెక్టర్‌లు పాటి దామోదర్‌రెడ్డి, పైండ్ల మదుసూదన్‌రెడ్డి,డిసిసి జనరల్ కార్యదర్శి పెంటయ్యగౌడ్,పడాల రాములు,ఎంపిటిసిలు గుండాల రాములు, రామరెడ్డి, ఓబిసి సెల్ అద్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్,మైనార్టీ సెల్ అద్యక్షుడు వాజిద్, వెంకటయ్య,మానయ్య, చేవెళ్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జూకన్నగారి శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీకాంత్‌రెడ్డి, వార్డు సభ్యులు మల్గారి మల్లారెడ్డి,నాయకులు పాండు యాదవ్, సుశాంత్,అజీం,సలీం,దర్శన్ తదితరులు పాల్గోన్నారు.


చేవెళ్ల మండల కేంద్రంలోని ఇందిరా గాంధీ విగ్రహంకు పూలమాలలు వెసి నివాళులర్పించిన డిసిసి మాజీ అధ్యక్షుడు పడాల వెంకట్‌స్వామి, బీంభరత్, సత్యనారాయణరెడ్డి,అంజనేయులు, దర్శన్‌లు

# కార్యకర్తలే కాంగ్రెస్ బలం

## - భారత్ జోడో యాత్రలో వారి కృషి అమోగం
## - టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్
## - భారత్ జోడో యాత్ర ఏడాది పూర్తి కావడంతో పట్టణంలో ఘనంగా ర్యాలీ, సంబరాలు.



**షాద్‌నగర్, సెప్టెంబర్ 7, (ప్రభాతవార్త) :**
కాంగ్రెస్ పార్టీకి ప్రధాన బలం, బలగం కార్యకర్తలేనని, వారు లేనిదే ఏ కార్యక్రమం దిగ్విజయం కాదని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ కొనియాడారు. షాద్‌నగర్ మీదుగా వెళ్లిన భారత్ జోడో యాత్ర సహితం దిగ్విజయం కావడంలో కార్యకర్తలు, నాయకుల కృషి పట్టుదలేనని ఆయన పేర్కొన్నారు. ఏఐసీసీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర గురువారం నాటికి ఏడాది పూర్తి కావడంతో స్థానిక నియోజకవర్గ ఇంఛార్జీ, టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలోని రైల్వేస్టేషన్ నుంచి పట్టణ ముఖ్యకూడలీ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా దప్పు వాయిద్యాలతో, ఆటపాటలతో కార్యకర్తలు, నాయకులు సంబరాలు జరుపుకుంటూ ర్యాలీని నిర్వహించారు. అనంతరం ముఖ్యకూడలీలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వీర్లపల్లి శంకర్, తదితర కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీర్లపల్లి మీడియాతో మాట్లాడుతూ... దేశ ఐక్యత కోసం రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర ఎంతో దిగ్విజయం అయిందని ఆయన గుర్తు చేశారు. ముఖ్యంగా సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం ఏం చేయాలో సామాన్య ప్రజల అభిప్రాయాలు తీసుకుంటు యాత్ర ముందుకు సాగిందని, వారి అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యమని ఆయన అన్నారు. అన్ని వర్గాలను అభివృద్ధి పథంలో నడిపి దేశాన్ని ఐక్యం చేయడానికే రాహుల్ గాంధీ కృషి చేస్తున్నారని, అందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ఆయనకు తోడుగా నిలుస్తున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని, వారి గద్దె దింపే సమయం ఆసన్నమైందని ఆయన మండి పడ్డారు. ప్రజల అభివృద్ధి కోసం చేయాల్సిన ప్రభుత్వాలు తమ స్వలాభం కోసం పనిచేస్తున్నాయని ఆయన దుయ్యబట్టారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఏ కార్యక్రమాన్ని తీసుకొచ్చిన షాద్‌నగర్ నియోజకవర్గంలో కార్యకర్తలు ముందుండి ఆ కార్యక్రమాన్ని దిగ్విజయం చేస్తున్నారని, అందుకు వారికి తన శిరసు వంచి నమస్కారిస్తున్నానని ఆయన ప్రతి కార్యకర్తకు అభివాదం చేశారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమని, అధికార బీఆర్ఎస్, కేంద్ర బీజేపీ పార్టీలకు తగిన బుద్ది చెప్పడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, ఫరూఖ్‌నగర్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన చికిత్సకు సిఎం ఆర్ఎఫ్ ఎల్ఓసీ అందజేత

**ఘట్‌కేసర్, సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదల వైద్యానికి సాయం అందుతుందని చౌదరిగూడ సర్పంచ్ బైరు రమాదేవి రాములుగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మండలం చౌదరిగూడ వెంకటాద్రిటౌన్‌షిప్‌కాలనీకి చెందిన వి.ఈశ్వరయ్య కిడ్నీల అనారోగ్యంతో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందడానికి సీఎం సహాయనిధికి ధరఖాస్తు చేసుకున్నాడు. మంత్రి మల్లారెడ్డి సహకారంతో రూ.2.50 లక్షలు మంజూరు కాగా ఎల్ఓసీ పత్రాన్ని గురువారం సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్ చేతుల మీదుగా ఈశ్వరయ్య కుటుంబసభ్యులకు అందజేశారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందిన పేదలకు బిల్లులు సమర్పిస్తే మంత్రి ద్వారా సీఎం ఆర్ఎఫ్ మంజూరు చేయిస్తున్నామని, నిమ్స్‌లో మెరుగైన చికిత్స అవసరమైన బాధితులకు ఎల్ఓసీ జారీ చేయించి ఆదుకుంటున్నామని సర్పంచ్ తెలిపారు. మాజీ సర్పంచ్ బైరు రాములుగౌడ్, నారపల్లి మాజీ ఉపసర్పంచ్ మోటుపల్లి పాండు, కొర్రెముల మాజీ వార్డుసభ్యులు పసుమాల బాల్‌రాజ్‌లు ఉన్నారు.


చౌదరిగూడలో బాధితుని చికిత్సకు ఎల్ఓసీ అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి రాములుగౌడ్

## కోతుల నివారణకు కలెక్టర్ చర్యలు తీసుకోవాలి : సర్పంచ్


మెక్కలకు మందులు వేయిస్తున్న సర్పంచ్ రాజిరెడ్డి

**దోమ.సెప్టెంబర్ 7 ప్రభాతవార్త :**
కోతులవల్ల పంటనష్టం,హరితహారంలో పెంచుతున్న మొక్కలను విరగ్గొట్టడంతో తీవ్ర నష్టం జరుగుతుందని దోమ సర్పంచ్ రాజిరెడ్డి తెలిపారు. గురవారం నాడు దోమ గ్రామంలో అవెన్యూ పరిదిలో పెంచుతున్న మొక్కలకు డిఏపి ఫర్టిలైజర్ వేస్తున్న పనులను పరిశీలించారు.ఈ సందర్భముగ మాట్లాడుతూ కొతులు ఇండ్లలోకి చేరి బెదిరించి ఇంట్లో తినే వస్తువులు,సామానులు ఎత్తుకెళ్ళి పోతున్నాయని అన్నారు.హరితహారంలో పెంచుతున్న మెక్కలను విరిసి పారేస్తున్నాయని కూలీలు చేసిన పని వృదా అయిపోతుందని తెలిపారు.గ్రామములో బంటల ఇల్లు, పెంకుటిల్లు లపై తిరుగుతూ విరగ్గోట్టుతున్నాయని,ఇంట్లోకి దౌర్జన్యంగా వెళ్ళుతూ మహిళలపై దాడి చేస్తున్నాయని అన్నారు.దోమ గ్రామ పరిసరాల్లో వేల సంఖ్యలో కోతుల బెడద ఉందని ఈ విషయంపై వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చొరవ తీసుకొని కోతుల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు.

## సిఎం కెసిఆర్ రైతు రుణమాఫీకి శ్రీకారం

**-రైతులకు మంజూరు పత్రాల పంపిణీ**


అలియాబాద్ గ్రామానికి చెందిన రైతులకు రుణమాఫీ పొందిన పత్రాలను అందజేస్తున్న డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట మండల రైతుసమితి అధ్యక్షులు కె.కృష్ణారెడ్డి, తదితరులు

**శామీర్‌పేట, సెప్టెంబరు 7, ప్రభాతవార్త**
అలియాబాద్ గ్రామానికి చెందిన రైతులకు ప్రభుత్వం రుణ మాఫీ చేయటంతో అందిన మంజూరు పత్రాలను రైతులకు అందజేసినట్లు డిసిఎంఎస్ వైస్‌చైర్మన్ ఆర్.మధుకర్‌రెడ్డి, శామీర్‌పేట మండల రైత సమన్వయ సమితి అధ్యక్షులు కె. కృష్ణారెడ్డిలు తెలిపారు. శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ గ్రామానికి చెందిన కొక్కొండ బుచ్చమ్మకు 61వేలు, దుద్దెడి మల్లయ్యకు 53వేల రూపాయలు రుణమాఫీ అయినట్లు ప్రభుత్వం నుంచి అందిన పత్రాలను వారు ఆ రైతులకు అందజేశారు. రాష్ట్ర సిఎం కెసిఆర్ రైతులకు రుణమాఫీ చేసి ఆర్థికంగ ఆదుకున్నారని, రైతాంగంకు తెలంగాణ ప్రభుత్వం అండగ ఉంటుందని ఆర్. మధుకర్‌రెడ్డి, కె.కృష్ణారెడ్డిలు పేర్కొన్నారు.కార్యక్రమంలో సంఘం డైరక్టర్లు భూ మిరెడ్డి, నరేందర్‌రెడ్డి, సొసైటీ సిఇఓ నర్సింలు, సంఘ సభ్యులు రైతులు, పాల్గొన్నారు.

## నేడు మాణిక్‌రావు వర్ధంతి వేడుకలు

**తాండూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :**
స్వర్గీయ మాజీ మంత్రి ఎం. మాణిక్‌రావు మహారాజ్ 7వ వర్ధంతి వేడుకలు నేడు తాండూరులో ఘనంగా నిర్వహిచనున్నట్లు మహారాజ్ కుటుంబసభ్యులు గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం 11-30గంటలకు పట్టణంలోని డీసీఎంఎస్ కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న మాణిక్‌రావు మహారాజ్ విగ్రహానికి నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12గంటలకు పట్టణంలోని తులసిగార్డెన్‌లో మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు సంస్మరణ సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో మహారాజ్ అభిమానులు, ఆత్మీయులు, శ్రేయోభిలాషులు, బంధువులు, రాజకీయ నాయకులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు.

# వాడ వాడలా శ్రీకృష్ణాష్టమి వేడుకలు


వివేకావాణి విద్యాలయంలో ఉట్టి కొడుతున్న చిన్ని కృష్ణయ్యలు


పరిగిలో కృష్ణాష్టమి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

**వికారాబాద్ పట్టణంలో..**

**వికారాబాద్,సెప్టెంబర్ 7, ప్రభాతవార్త:** పట్టణంలోని పలు కాలనీల్లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. విద్యా సంస్థలకు సెలవు రోజు ఉన్నప్పటికీ కృష్ణాష్టమి వేడుకలను చిన్నారి విద్యార్థులతో కన్నుల పండుగగా నిర్వహించారు. ఎటు చూసిన కృష్ణయ్య, గోపికల వేషధారణలో చిన్నారులు కనిపించారు. ఇంటి వద్ద ఉన్న మహిళలు సైతం పసి పాపలకు కృష్ణయ్య, గోపికలు వేషధారణ లతో అలంకరించి..కృష్ణయ్య నే తమ ఇంటికి వచ్చారు అన్నట్లుగా మురిసి పోయారు. ఇందులో భాగంగా పట్టణంలోని శ్రీ వివేకా వాణి విద్యాలయంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యతిథిగా స్థానిక కౌన్సిలర్ మాలె గాయత్రి హాజరయ్యారు. చిన్ని కృష్ణయ్యలు ఉట్టి కొట్టే వేడుకను ఆనందంగా తిలకించారు. విద్యార్థుల తల్లిదండ్రులు సైతం అక్కడి కి చేరుకుని చిన్నారుల ఆటా పాటలు చూసి మురిసి పోయారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ నాగయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎం.నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

**పరిగి మున్సిపల్‌లో ..**

**పరిగి సెప్టెంబర్7,ప్రభాతవార్త :** పరిగి మున్సిపల్ పరిధిలోని సుదీక్ష ప్రైవేట్ పాఠశాలలో గోకులాష్టమి ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణనీ వేషాదారణలో ఉత్సాహంగా ఉట్లును కొట్టారు.ఈ కార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్స్ వీరేష్,స్కూల్ ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

**తాండూరు పట్టణంలో...**

**తాండూరు, సెప్టెంబరు 7, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలో శ్రీ కృష్ణుని జయంతి వేడుకలు ఘనంగా జరుపుకొన్నారు. చిన్నారుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణ పలువురిని ఆకట్టుకుంది. కృష్ణాష్టమిని పురస్కరించుకొని పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. అదేవిదంగా పలువురు మహిళలు ఇళ్లలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తమ చిన్నారులను కృష్ణుడు, గోపికల వేషధారణతో అందంగా చూడముచ్చటగా అలంకరించారు. అదేవిదంగా ప్రైవేటు పాఠశాలల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గొల్లభామల వేషధారణలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల నృత్య ప్రదర్శణ పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం పెరుగుబసంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చిన్నారి కృష్ణులు ఉట్టిని పగులగోట్టేందుకు ఉత్సాహంగా ముందుకువచ్చారు. ఒకరిపై ఒకరు రంగు నీళ్ల చల్లకుంటూ ఆనందంగా ఉట్టిని పగులగొట్టారు.

**బొంరాస్‌పేట్ మండలంలో...**

**బొంరాస్‌పేట్,సెప్టెంబర్7,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండలం తుంకిమెట్ల శ్రీ విద్యాజ్యోతి పాఠశాలలో కరస్పాండెంట్ శేఖర్ అధ్వర్యంలో ఎచ్ఎం కుర్మయ్య ఘనంగా నిర్వహించారు.విద్యార్థులచే శ్రీకృష్ణుడు,గోపికలు వేషధారణలో ప్రత్యేకంగా తయారుచేసి వారిచేత ఉట్టి కొట్టించడం జరిగింది.అనంతరం ఉపాధ్యాయులు,విద్యార్థులతో కలిసి భక్తిపాటలతో కోలాటం,ఇతర ఆటలను ఆడటం జరిగింది. విద్యార్థులలో విద్యాతోపాటు మన సంస్కృతి సాంప్రదాయాలు, పెద్దలు,ఉపాధ్యాయులపట్ల గౌరవం,వ్యాయమం వంటి అనేక విషయాలపట్ల అవగాహన నేర్పించడం జరుగుతుం దని దీని విద్యార్థులలో మంచి ప్రవర్తన ఏర్పాడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లలిత, నాగరాణి, అర్చన, మాధవి, జ్యోతి, విద్యార్థుల తల్లిదండ్రులు అర్చన, రాములు, ఆశన్న, రాములు, నాగప్ప, పాల్గోన్నారు.


గోపిక వేషధారణలో చిన్నారి


వేడుకలో పాల్గోన్న ఉపాధ్యాయులు